SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడ ఎడిషన్ మాత్రం
(ఆదివారపు సంచికతో సహా)

	ఏజంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	64—50	73—00
అర్ధ సంవత్సరం	32—25	36—50
3 నెలల చందా	16—50	18—25
నెల చందా	5—50	6—25

304091

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ గురువారం 13—1—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 280 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

షేక్ ముజీబ్ ప్రధానిగా బంగ్లాదేశ్‌కు కొత్త మంత్రివర్గం ఏర్పాటు

బంగ్లాదేశ్‌కు పోలెండ్, మంగోలియాల గుర్తింపు

న్యూఢిల్లీ, జనవరి 12:

బంగ్లాదేశ్‌ను పోలెండ్, మంగోలియాలు నేడు గుర్తించినవి.

పోలెండ్ ఉప విదేశాంగమంత్రి నేడిక్కడ బంగ్లాదేశ్ దవుత్యాధికారి శ్రీ హెచ్. ఆర్. వాకీరికి బంగ్లాదేశ్‌ను గుర్తిస్తూ పోలెండ్ తీసుకున్న నిర్ణయాన్ని తెలియజేశారు.

తూర్పు జర్మనీ, బల్గేరియాలు తరువాత మంగోలియా నేడు బంగ్లాదేశ్‌ను గుర్తించింది. మంగోలియా నిర్ణయాన్ని గురించి ఆ దేశ రాయబారి శ్రీ డెమిడవాంగ్ నేటి ఉదయం ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం అధిపతి శ్రీ హుమయూన్‌రషీద్ చౌధురికి తెలియజేశారు.

మాతృసంగా ఆవిర్భవించిన బంగ్లాదేశ్‌ను గుర్తించిన దేశాలలో మంగోలియా అయిదవది. ఇప్పుడు మంగోలియా, బంగ్లాదేశ్‌లు పరస్పరం దవుత్య ప్రతినిధులను ఏర్పాటుచేసు కోవడానికి సన్నద్ధులను రూపొందిస్తాయి.

ఈ అయిదు దేశాలు చూపిన ఆదర్శాన్ని ఇతరులు కూడా అనుసరించి, వాస్తవ పరిస్థితిని ఆమోదించగలరని తాను ఆశిస్తున్నానని శ్రీ చౌధురి అన్నారు. బంగ్లాదేశ్ ఇంకా పాకిస్తాన్‌లో భాగమేనని కొన్ని దేశాలు భ్రమపడినట్లయితే, వారిది ఉష్ట్రపక్షి విధానమే కాగలదని ఆయన అన్నారు. బంగ్లాదేశ్ ఆవిర్భవించింది. బంగ్లాదేశ్ స్వతంత్ర, సార్వభౌమాధికారత్వపు దేశంగా రూపొందిన విషయాన్ని ఎవరూ తిరగదోడజాలరు'' అని శ్రీ చౌధురి ప్రకటించారు.

మంగోలియా రాయబారి మాట్లాడుతూ తమ దేశం స్వతంత్రంగా జరిగే వ్యాయమైన పోరాటాన్ని అయినా మంగోలియా ప్రజలు, ప్రభుత్వము ఎప్పుడూ బలపరచ గలదని అన్నారు. ఢిల్లీలోని బంగ్లాదేశ్ దవుత్య ప్రతినిధికి, ఆయన ద్వారా బంగ్లాదేశ్ ప్రభుత్వానికి మంగోలియా రాయబారి హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేశారు. బంగ్లాదేశ్ శుభపరంపరలతో వర్ధిల్లగలదన్న ఆశాభావం వ్యక్తపరిచారు.

మంగోలియా ఆసియా నడిబొడ్డున ఉన్నదన్న విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ తమ దేశం శతాబ్దాల తరబడి భారత్‌తో సత్సంబంధాలు కలిగి ఉన్నదని చెప్పారు.

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ప్రకటన

ఢాకా, జనవరి 12: పాకిస్తాన్ కన్నా కొత్తగా ఆవిర్భవించిన బంగ్లాదేశ్‌ను గుర్తిస్తే, దానితో దవుత్య సంబంధాలు ఏర్పాటు చేసుకునే విషయం తమ దేశం పరిశీలించగలదని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ అబ్దుల్ సమద్ నేడిక్కడ అన్నారు.

తూర్పు జర్మనీ, బల్గేరియా, మంగోలియాలు బంగ్లాదేశ్‌ను గుర్తించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిరోజు మరిన్ని దేశాలు బంగ్లాదేశ్‌ను గుర్తించ గలవని ఆయన నవ్వుతూ చెప్పారు.

—:o:—

చిదంబరం, జనవరి 12: అన్నామలై విశ్వవిద్యాలయ విద్యార్థులు నేడు సమ్మె ప్రారంభించారు. సంక్రాంతి సెలవులకు ఒక రోజు ముందుగానే విశ్వవిద్యాలయం వారు తరగతులను మూసివేశారు.

బెంగాలీజాతి ఔద్ధత్యం

ఇక తన ప్రజల కర్తవ్యం పై షేక్ ముజిబుర్ వివరణ

ఢాకా, జనవరి 12: బెంగాలీజాతి తన ప్రజల నైతిక విలువ, ఉన్నత స్వభావం ద్వారా ప్రపంచానికి తన గొప్పతనాన్ని చూపగలదని షేక్‌ముజిబుర్ రహమాన్ నేడిచ్చుట ప్రకటించారు.

బంగ్లాదేశ్ ప్రజా రిపబ్లిక్ ప్రధానిగా పదవీస్వీకారం చేసిన అనంతరం శ్రీ ముజిబుర్ బంగభవన్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ మన సిద్ధాంతాలు, విలువలు మేరకు, పవిత్రమైన జాతిగా అభివృద్ధం సంపాదించడానికి మనందరం కృషి చేయాలి అన్నారు.

—:o:—

బంగ్లాదేశ్‌లో భారత ప్రతినిధి

న్యూఢిలీ, జనవరి 12: శ్రీ జె. ఎన్. దీక్షిత్, విదేశాంగశాఖలో డైరెక్టరు, బంగ్లాదేశ్‌లో భారత ప్రతినిధివర్గం తాత్కాలిక ఉప్పతాధికారిగా మంత్రి హోదాలో నియమితులయ్యారు.

ఆయన తన సిబ్బంది తొలి జట్టుతో ఈ నెల 17 న ఇక్కడనుంచి బయలుదేరి ఢాకా వెడుతున్నారు.

శ్రీ దీక్షిత్ 1958 లో భారత విదేశాంగ శాఖ సర్వీసులో చేరారు. 1971 ఏప్రిల్‌నుంచి బంగ్లాదేశ్ విభాగం అధికారిగా వ్యవహరిస్తున్నారు.

అధ్యక్షపదవికి బంగబంధు రాజీనామా: కొత్త అధ్యక్షులుగా అబుసయీద్ చౌధురి

పాత మంత్రులు కొత్త మంత్రివర్గ సభ్యులుగా చేరిక

ఢాకా, జనవరి 12:

బంగబంధు షేక్ ముజిబుర్ రహమాన్ బంగ్లాదేశ్ తొలి అధ్యక్షులుగా పదవి విరమణ చేసి, ప్రధాన మంత్రిగా నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

న్యాయమూర్తి అబూ సయీద్ చౌధురి బంగ్లాదేశ్ రెండవ అధ్యక్షులుగా అధికారాన్ని స్వీకరించారు.

రాజకీయమైన ఈ మార్పులతో బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రజాస్వామిక లక్షణాలు సుస్పష్టం చేయబడ్డాయి.

బంగభవన్‌లోని విశాలమైన సుందరమైన అతిథుల హాలులో నేటి సాయంకాలం 90 నిముషాల పేపు జరిగిన అధికార ప్రమాణ స్వీకరణోత్సవంలో, రాజధాని నగరంలోని విదేశీ దవుత్య ప్రతినిధులు, జాతీయ అసెంబ్లీకి ఎన్నికైన పెక్కుమంది సభ్యులు, ప్రపంచ పత్రికా ప్రతినిధుల సమక్షంలో బంగ్లాదేశ్ ప్రభుత్వ రాజకీయ వ్యవస్థలో సమగ్రమైన, కీలకమైన మార్పులు జరిగాయి.

ఐక్యరాజ్యసమితికి బంగ్లాదేశ్ ప్రతినిధి వర్గం నాయకుడుగా వెళ్ళిన, బంగ్లాదేశ్ స్వదేశ దవుత్య ప్రతినిధిగా వ్యవహరించిన న్యాయమూర్తి శ్రీ అబూసయీద్ చౌధురి బంగ్లాదేశ్ రెండవ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు అధ్యక్ష పదవికి బంగబంధు షేక్‌ముజిబుర్ రెహమాన్ రాజీనామా చేశారని మంత్రివర్గ కార్యదర్శి శ్రీ హెచ్. జడ్. ఇమామ్ అధికారిత్యా ప్రకటించారు.

ఆ తర్వాత షేక్‌ముజిబుర్‌రెహమాన్ నాయకత్వాన 12 మంది సభ్యులతో కూడిన కొత్త మంత్రివర్గం అధికారప్రమాణ స్వీకరణచేసింది. ఇంతకుముందు శ్రీ తాజుద్దీన్ అహమ్మద్ మంత్రివర్గం సభ్యులందరూ దానిలోవున్నారు.

కొత్త మంత్రివర్గ సభ్యులు శాఖల కేటాయింపు వివరాలు త్వరలో ప్రకటింపబడనున్నాయి.

శ్రీ తాజుద్దీన్ అహమ్మద్ బంగ్లాదేశ్ ప్రధానిగా నేడు రాజీనామా చేసే వరకు, తన మంత్రివర్గ సభ్యులతో 1971 ఏప్రిల్ 17 నుంచి అంటే బంగ్లాదేశ్ స్వతంత్ర ప్రకటన నాటి నుంచి 270 రోజులు అధికారంలో వున్నారు. బంగ్లాదేశ్‌లో విముక్తి పోరాటాన్ని సాగించారు. ఈ పోరాటంలో అగ్రగాములుగా నిలిచిన వారందరూ నేడు ఏర్పడిన కొత్త మంత్రివర్గంలో సభ్యులుగా వున్నారు.

మంత్రివర్గ సభ్యుల పేర్లు ఇవి:— 1. షేక్‌ముజిబుర్‌రెహమాన్, (2) సయ్యద్‌నజరుల్‌ఇస్లామ్, (3) తాజుద్దీన్‌అహ్మద్, (4) మన్సూర్ అలీ, (5) కొండోకర్‌ముష్తక్‌అహమ్మద్, (6) అబ్దుస్‌సమద్ అజాద్, (7) ఎ. హెచ్. ఎం. కమరుజ్జమాన్, (8) షేక్‌అబ్దుల్ అజీజ్, (9) యూసఫ్ అలీ, (10) అల్‌అజీజ్‌పోర్‌లహమ్మద్‌చౌధురి, (11) బాబూభాణీ భూషణ్‌మజుందార్, (12) డాక్టర్ కమల్ హుస్సేన్.

షేక్‌ముజిబుర్‌రహమాన్ ప్రమాణస్వీకారం చేసిన వెంటనే, ఆయన మంత్రివర్గ సభ్యులు 11 మంది కూడా అధికార ప్రమాణ స్వీకారాలు చేశారు.

కొత్త అధ్యక్షుడు, కొత్తమంత్రివర్గ ప్రమాణస్వీకరణోత్సవం బంగభవన్‌లో అలంకరించబడిన గదిలో బెంగాలీభాషలో జరిగింది.

మంత్రివర్గ సభ్యులందరిలోకి చిన్నవారు డాక్టర్ కమల్‌హుస్సేన్. ఆయన వయస్సు 44. ఆయన గత తొమ్మిది నెలలుగా పాకిస్తాన్ జైలులో వున్నారు. ఆయన, ఆయన కుటుంబం కూడా పాకిస్తాన్ విమానంలో షేక్‌ముజిబుర్ రహమాన్‌తోపాటు లండన్ తీసుకొనిపోబడ్డారు. అక్కడ నుండి ఢిల్లీ మీదుగా ఢాకా చేరారు.

1971 ఏప్రిల్ 17వ బంగ్లాదేశ్ స్వతంత్ర రిపబ్లిక్ స్థాపన ప్రకటన జరిగిన ప్పుడు, జైలులోవున్న బంగబంధును ఆ రిపబ్లిక్ అధ్యక్షులుగా ప్రకటించారు. ఆ తర్వాత సోమవారంనాడు ప్రజలు ఆనందోత్సాహంతో ఇచ్చిన స్వాగతంతో ఢాకాకు తిరిగి వచ్చారు.

ఆ తర్వాత గత రెండు రోజులుగా మంత్రి

(మిగతా 3 వ కాలంలో)

షేక్‌ముజీబ్‌తో చర్చలకు భుట్టో కొత్త షరతు

బంగ్లా నుంచి భారత్ సైన్యం వైదొలగాలట

న్యూఢిల్లీ, జనవరి 12: బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్‌ముజిబుర్ రెహమాన్‌తో చర్చలు జరుపటానికి పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ శ్రీ జుల్‌ఫికర్‌అలీ భుట్టో ఒక షరతు పెట్టారని రేడియో పాకిస్తాన్ పేర్కొన్నది.

'తూర్పు విభాగం' నుంచి భారత సైన్యాలు ఉపసంహరింపబడనంతకాలం తమకు శ్రీ ముజిబుర్‌కు మధ్య చర్చలనేవి సాధ్యం కావని శ్రీ భుట్టో పేర్కొన్నారని తెలుస్తోంది. శ్రీ భుట్టో యొక్క పత్రికా వ్యవహారాల కార్యదర్శి పై షరతును శ్రీ భుట్టో పేర్కొన్నట్లు వెల్లడి చేశారని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

పాక్ అధ్యక్షుని పత్రికా వ్యవహారాల కార్యదర్శి పై విషయాన్ని పేర్కొంటూ గత వారాంతంలో షేక్ ముజిబుర్ రెహమాన్ పాకిస్తాన్‌నుంచి వెళ్ళి పోతున్నప్పుడు యిరువురు నాయకులు కూడా తమ మధ్య చర్చల వివరంగా జరగాలన్న అంశంపై అంగీకారానికి వచ్చారని కూడా వివరించారు. శ్రీ భుట్టో శ్రీ ముజిబ్‌లు యిరువురు కొంత కాలం తరువాత వివరమైన చర్చలు జరుపుకోవాలన్న అంశంపై అంగీకారాన్ని పరస్పరం వ్యక్తం చేసుకోడం జరిగింది కాని అటు తరువాత ఢిల్లీలో షేక్ ముజిబ్ ప్రకటనలను చూడగా అనేక ప్రశ్నలు ఉదయించాయని శ్రీ భుట్టో అనుకుంటున్నారు అని వివరించారు.

ఢిల్లీలోను అటు పర్యాత ఢాకాలోను కూడా షేక్ ముజిబుర్‌రహమాన్ చేసిన ప్రకటనలపై పాక్ అధ్యక్షులు అటు తరువాత ఒక ప్రకటన చేస్తారట. ఈ ప్రకటన తగిన సమయంలో చేయటం జరుగుతుంది అని కూడా ఆయన అన్నారని పాక్ రేడియో పేర్కొన్నది.

అంతకు పూర్వం నేడు ఢాకాలో బంగ్లాదేశ్ విదేశాంగవ్యవహారాల మంత్రి అబ్దుల్ సమద్ మాట్లాడుతూ పాకిస్తాన్ తమ కొత్త దేశాన్ని గుర్తించిన తరువాతనే తాము ఆ దేశంతో దవుత్య సంబంధాలు పెంచుకునే విషయం యోచించగలమని స్పష్టం చేశారు.

5 వ కాలం తరువాయి

పర్వ సమావేశాలు వరసగా జరిగాయి. గత ఏడాది స్వాతంత్ర్యం ప్రకటిస్తూ చేసిన తాత్కాలికమైన ప్రభుత్వ ఏర్పాట్లస్థానే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యపు ఏర్పాట్లు జరగాలన్న నిర్ణయం జరిగింది.

ఆ ప్రకారం తాత్కాలిక రాజ్యాంగ ఉత్తర్వుల అధ్యక్షుని హోదాలో బంగబంధు జారీ చేశారు. ఆ రాజ్యాంగం ప్రకారం—ప్రజలకు సంజాయిషీపడే మంత్రివర్గానికి ప్రధానిగా పదవీ స్వీకారం చేయడానికి గాను అధ్యక్ష పదవికి బంగబంధు రాజీనామా చేశారు.

1970 ఎన్నికలలో జాతీయ అసెంబ్లీకి ఎన్నికైన ప్రజాప్రతినిధులు త్వరలోనే సమావేశం కానున్నారు. అప్పుడు షేక్‌ముజిబుర్‌రహమాన్ తన మంత్రివర్గాన్ని ఆ అసెంబ్లీకి పరిచయం చేస్తారు.

ప్రధానమంత్రి శ్రీమతి గాంధీతో బంగబంధు షేక్‌ముజీబ్.

ఐచ్ఛికంగానే ఆంధ్ర ఉద్యోగుల బదిలీ

బలవంతంలేదనిముఖ్యమంత్రిప్రకటన: ఆంధ్రలోని తెలంగాణా సిబ్బందికి ఉత్తర్వు వర్తించదనివెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12: "తెలంగాణా ప్రాంతంలో ఉన్న కొన్ని తరహాల ప్రభుత్వోద్యోగులు ఐచ్ఛికంగా ఆంధ్ర ప్రాంతానికి వెడతామంటే వారిని పంపించ దానికే ప్రభుత్వం జనవరి 5వ తేదీన ఒక ఉత్తర్వు జారీ చేసింది. ఇందులో నిర్బంధంఏమీలేదు. ఆంధ్ర ప్రాంతంలో ఉన్న తెలంగాణావారికి మటుకు ఈ ఉత్తర్వు వర్తించదు" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఛాంబరులోని తమ నివాసభవనంలో పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

తెలంగాణాలోని ఆంధ్రప్రాంతం ఉద్యోగులకే ఈ ఉత్తర్వు వర్తింపచేసి, ఆంధ్ర ప్రాంతంలోని తెలంగాణా సిబ్బందికి వర్తింపచేయక పోవడం పక్షపాతం కాదా అనగా అది పక్షపాతం కాదని ముఖ్యమంత్రి అన్నారు.

ఇలా కోరుకున్నవారి 1969 జనవరిలోనా అని అడిగా 1969 లోనూ తరువాత కూడా వారు ఆ విధమైన కోర్కెలు తెలుపుతూ వచ్చారని ముఖ్యమంత్రి అన్నారు.

ఆ ప్రాంతంలో ఉద్యోగం లేకపోయినా ప్రభుత్వం సృష్టించి వారినిపంపడానికి సాధ్యం చేయడం న్యాయమని ప్రభుత్వం తలచి అలాంటి ఉత్తర్వు జారీ చేసిందని ఆయన చెప్పారు. స్వచ్ఛందము అనేపేరిట ఎవరినీ బలవంతం చేయబోవడంలేదని కూడా పేర్కొంటూ అలాంటి ఆరోపణలను ఆయన ఖండించారు.

ఉద్యోగుల ప్రాంతీయీకరణ జాబితా: కేంద్రం ఆమోదం

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల ప్రాంతీయీకరణ జాబితా సఫలతకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలియజేసిందని సభకు సిద్ధంగానే ఉన్నదని యుక్తమైన సమయంలో ప్రభుత్వం దాని అమలు గురించి తగు నిర్ణయం చేయగలదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పత్రికా ప్రతినిధులతో చెప్పారు. హైకోర్టు నిర్ణయంకోసం ఎదురు చూస్తున్నారా అనగా యుక్తమైన సమయం కోసం చూస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

ఏ రాజకీయ వార్తితో పొత్తులేకుండా తెలంగాణాలో కూడా కాంగ్రెస్ పోటీ

రాష్ట్రకాంగ్రెసు ఎన్నికలసంఘం అభిప్రాయపడినట్లు శ్రీఇస్మాయిల్ వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 12:

తెలంగాణాలో కూడా ఆంధ్రప్రాంతంలో వలెనే యే రాజకీయ పక్షం తోను ఏరాంటి సర్దుబాట్లు అవసరంలేదని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘం ఏకగీవ అభిప్రాయాన్ని వెల్లడించిందనీ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షు నేడు చెప్పారు.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అఖండమైన విజయాన్ని సాధించగలదనీ, శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఇవేళ గాంధి భవనంలో ఢిల్లీ నుంచి వచ్చాక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

ఉపాధ్యక్షులు శ్రీ టి.అంజయ్య, సర్దుబాటు వుంటే ముందే అని అన్నమాట వాస్తవమే అనీ, మొత్తం మీద అభిప్రాయం సర్దుబాట్లు అవసరం లేకుండానే, కాంగ్రెసు ఘన విజయం సాధించగలదనే అభిప్రాయం వున్నదనీ శ్రీఇస్మాయిల్ అన్నారు.

చిత్తూరు జిల్లా సంఘం ఏర్పాటు విషయంలోవివిధవర్గాల రాయబారాలు విని, అఖిల భారతకాంగ్రెస్‌సంఘం ఎవరినివేర్చుకోవాలోతగు సలహాయిచ్చిందని శ్రీఇస్మాయిల్ ప్రకటించారు. రాష్ట్ర కాంగ్రెసు ద్వారానే కాంగ్రెసులో కొత్తగా ప్రవేశించేవారు చేరాలనీ, ఇంతవరకు కొందరు ఆ విధంగా చేయలేదనీ శ్రీ ఇస్మాయిల్ చెప్పారు. ఎవరిని చేర్చుకోవాలో ప్రదేశ్ కాంగ్రెస్‌కే తగు అధికారం వున్నదన్నారు. తమ జాబితా ఆమోదిస్తే నేగాని, కాంగ్రెస్

(మిగతా 4 వ పేజీలో)





భారత ప్రభుత్వము

షిప్పింగ్ & ట్రాన్స్పోర్టు మినిస్ట్రీ

డైరెక్టరేట్ జనరలీ ఆఫ్ షిప్పింగ్,

జహాజ్‌భవన్, వాల్‌చంద్ హీరాచంద్ మార్గ్, బొంబాయి—1

1972 విద్య సంవత్సరమునందు టి. ఎస్. "డఫ్రిన్/రాజేంద్ర" బొంబాయి నందున్నూ, డైరెక్టరేట్ ఆఫ్ మెరైన్ ఇంజనీరింగ్ (ట్రెయినింగ్, కలకత్తా/బొంబాయి నందున్నూ ప్రవేశము:

ఒక్కొక్క సెంటర్‌నకు తగినంతమంది అభ్యర్థులు హాజరగుటకు లోబడి, పైన తెలుపబడిన సంస్థలందుగల నేవిగేషన్ మరియు మెరైన్ ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశము పొందుటకు తేది 25, 26, మేనెల 1972 నాడు కంబైన్డ్ వ్రాతపరీక్ష నడుపబడును.

పరీక్షా కేంద్రములు

(1) కలకత్తా (2) బొంబాయి (3) ఢిల్లీ (4) లక్నో (5) పాట్నా (6) కటక్ (7) భోపాల్ (8) హైదరాబాద్ (9) బెంగుళూరు (10) మద్రాసు (11) మండపమ్ (12) గౌహతి (13) అహమదాబాద్ (14) జైపూర్ (15) త్రివేండ్రం (16) నాగపూర్ (17) పోర్ట్‌బ్లయర్ (18) ఎర్నాకులం (19) తిరువేంద్రం (20) విశాఖపట్నం.

పరీక్షకు సంబంధించిన సబ్జక్టులు: (1) ఇంగ్లీషు (ఒకసేవరు), 3గంటలు—100 మార్కులు. (ii) లెఖలు (ఒకసేవరు)— 3 గంటలు—100 మార్కులు. (iii) ఫిజిక్సు (ఒకసేవరు) —3 గంటలు—100 మార్కులు. (iv) కెమిస్ట్రీ (ఒకసేవరు)—1½ గంటలు—50 మార్కులు. (5) జనరల్ నాలెడ్జి (ఒకసేవరు)—1½ గంటలు—50మార్కులు ఈ ఎంట్రెన్సు పరీక్ష యొక్క ఫలితములు ఆధారంగా అభ్యర్థులు మెడికల్ పరీక్షకు మరియు ఇంటర్వ్యూకు కలకత్తా/బొంబాయి నందు సెలక్షన్ బోర్డు యెదుటకు పిలువబడెదరు. ప్రయాణ ఖర్చులు అభ్యర్థులు తామే భరించవలెను. మరియు పరీక్ష మరియు ఇంటర్వ్యూ సెంటర్లందు నివాస మరియు భోజన వసతులు తామే ఏర్పాటు చేసుకొనవలెను.

మొత్తము సీట్లలో పదునైదు శాతము షెడ్యూల్డు కులములకు చెందిన అభ్యర్థులకు మరొక అయిదు శాతము షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకున్ను — తగిన అభ్యర్థులు లభించిన యెడల—కేటాయింపబడును.

వయోపరిమితి

అభ్యర్థులు 1972 జనవరి 1వ తేదినాటికి 16 నుండి 18 యేండ్ల వయస్సు కలిగి వుండవలెను. అనగా 1954 జనవరి 2వ తేదీ మరియు 1956 జనవరి 1వ తేదీ మధ్య జన్మించియుండవలెను. ఈ వయోపరిమితి యేస్థితిలోకాని సడలింపబడదు.

ప్రవేశమునకు అర్హతలు

ఫిజిక్సు, కెమిస్ట్రీ, మరియు లెఖలు యెలక్టివ్ సబ్జక్టులుగా గుర్తింపబడిన బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నుండి హైయ్యర్ సెకండరీ ఎగ్జామినేషన్ నందుగాని లేక అందుకు సమానమైన ఎగ్జామినేషన్ నందుగాని లేక సైన్సునందు యూనివర్శిటీ ఎగ్జామినేషన్ నందుగాని ఉత్తీర్ణులై యుండవలెను. అర్హతనిచ్చే పైపరీక్షలకు హాజరైనట్టియు లేక హాజరు కాదలచినట్టియు అభ్యర్థులుకూడా యీ పరీక్షలకు ప్రవేశము పొందుటకై దరఖాస్తు చేయ అర్హులు. అయితే యిట్టివారు 1972 జూలై 10వ తేదీకి మించకుండా పదవ పరీక్ష లందు ఉత్తీర్ణులైనట్లు తగిన ఋజువు పత్రములను హాజరు పర్చవలెను.

దరఖాస్తు

దరఖాస్తు ఫారములు మరియు యితర సమాచారం: ఉచితముగా లభింపగలవు. వీనిని అసిస్టెంటు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (ట్రెయినింగ్) వారినుండి, వారికి స్వంత అడ్రసు మరియు 20 పైసల పోస్టేజీ స్టాంపు 5 పైసల రెవ్యూజీ రీలీఫ్ స్టాంపు గల 23 సెం. మీ. × 10 సెం. మీ. కవరును జతపర్చి, పంపి పొందవచ్చును. పదరు కవరు మీద బుక్ పోస్ట్, అని వ్రాయవలెను. దరఖాస్తు నందున్నూ, మరియు స్వంత అడ్రసు గల కవరుమీదను, పెద్ద అక్షరములలో, పూర్తి పోస్టల్ అడ్రసు తెలుపవలెను. దరఖాస్తు ఫారము నస్సయికొరకై వ్రాయబడిన అభ్యర్థన గల కవరుమీద డఫ్రిన్ / డి.ఎం.ఎస్.టి. దరఖాస్తు ఫారమునకు అభ్యర్థన—అని యెడమచేతివైపు పై భాగమున వ్రాయవలెను.

ప్రాస్పెక్టస్

ఈ రెండు కోర్సులకు సంబంధించిన ఫీజు, స్కాలర్‌షిప్పులు, వగైరా పూర్తి వివరములుగల ప్రాస్పెక్టస్ అసిస్టెంటు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (ట్రెయినింగ్) వారినుండి సెటు ఒకటికి రు. 2/—వంతున క్రాస్డ్ పోస్టల్ ద్వారా డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్, బొంబాయి—1 వారికి చెల్లింపునట్లు పంపి పొందవచ్చును. ప్రాస్పెక్టస్ నస్సయి కొరకు పంపే అభ్యర్థన పత్రములో పూర్తి పోస్టల్ అడ్రస్ తెలుపు ప్రత్యేక అభ్యర్థన పంపవలెను. ప్రాస్పెక్టస్ నస్సయికొరకు పంపు అభ్యర్థన గల కవరుమీద "ప్రాస్పెక్టస్‌నకు అభ్యర్థన" అని ఎడమచేతివైపు మూల వ్రాయవలెను.

ముగింపు తేదీ

అవివాహితులైన పురుష అభ్యర్థులనుండి అన్నివిధములా సక్రమముగా భర్తీ చేయబడిన దరఖాస్తు ఫారములు, అసిస్టెంటు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (ట్రెయినింగ్) వారికి 1972 మార్చి 31 వ తేదినాడు లేక అంతకు ముందుగానే చేరునట్లు పంపవలెను. పైన తెలుపబడిన ఆఖరు తేదీకి దరిమిలా అందుకొనబడు దరఖాస్తులు ఆలోచింపబడవు.

1972 మార్చి 24నాడు పోస్టుద్వారా ఖాళీ దరఖాస్తు ఫారములు పంపడం నిలిపివేయబడును.

davp-621(100)/71

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

తేనె హెల్తు విజిటర్లకు మాత్రమే

ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్ మరియు కింగ్‌జార్జి హాస్పిటల్, విశాఖపట్నం నందు 2 యేండ్ల కాలము జరుపబడు జనరల్ సిక్ నర్సింగ్ ట్రెయినింగునందు ప్రవేశము పొందుటకై యీ క్రింద తెలుపబడిన ప్రొఫార్మాలో 1961 యేడాదిలోగాని లేక అంతకుముందుగాని మెడికల్ అండ్ హెల్తు డిపార్టుమెంటు వారిచే నియమింపబడిన అర్హులైనట్టి హెల్తు విజిటర్ల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుదారు మెట్రిక్యులేషన్ / ఎస్.ఎస్.ఎల్.సి / హెచ్.ఎస్.సి., లేక అందుకు సమాన అర్హత కలిగియుండవలెను.

దరఖాస్తులన్నియు అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్తు సర్వీసెస్ (మెట్రిక్యులేట్ & హెల్తు హెల్తు) 6—1—347, మహబూబ్‌మంజిల్ కైరతాబాద్, హైదరాబాద్, వారికి డిస్ట్రిక్టు మెడికల్ అండ్ హెల్తు ఆఫీసరు, వారిద్వారా వారి రిమార్కులతో తేది 15 జనవరి 1972 వాటికి లేదా అంతకుముందుగానే అందేట్లు పంపవలెను.

ప్రొఫార్మా

1972 ఫిబ్రవరి నుండి 2 యేండ్ల కాలము జనరల్ సిక్‌నర్సింగునందు శిక్షణపొందుటకై డిప్యూటేషన్‌మీద పంపుటకు అర్హతగల హెల్తు విజిటర్ల అంగీకారపు దరఖాస్తు నమూనా.

1. హెల్తు విజిటరు పేరు .....
2. పుట్టినతేదీ (క్రిస్టియన్ సంవత్సరము/వరాహము) .....
3. అర్హతలు:
   హెచ్. ఎస్. సి, ఎస్. ఎస్. ఎల్. సి., లేక మెట్రిక్ పరీక్ష అయినారా, అయినచో పాస్ సర్టిఫికేటు యొక్క అటెస్టెడ్ కాపీ జతపర్చవలెను. .....
4. (i) హెల్తు విజిటరు (ట్రెయినింగునందు ఉత్తీర్ణులైనారా? .....
   (ii) చదివిన హెల్తు స్కూలు పేరు, హెచ్.వి. (ట్రెయినింగు పొంది ఉత్తీర్ణులైన యేడాది మరియు నెల. .....
5. హెల్తు విజిటరు (ట్రెయినింగు పరీక్షయందు ఉత్తీర్ణులైన తరువాత, హెల్తు విజిటరు క్యాడిగిరీలో ఉద్యోగమునందు నియమింపబడినదేది
6. డిప్యూటేషన్‌మీద రెండు యేండ్ల కాలము సిక్—నర్సింగ్‌నందు శిక్షణ పొందుటకు అంగీకరింపగలరా? (i) అంగీకరించునెడల, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ హైదరాబాదునకు లేక కింగుజార్జి హాస్పిటల్ విశాఖపట్నం లేక యీ రెంటిలో యేదైన ఒక దానికి పంపగోరుచున్నారా?
7. హెల్తు విజిటరు పనిచేయుచున్న ప్రాంతమునకు చెందిన అధికారియొక్క రహస్యపు రిమార్కులు.

హెల్తు విజిటరు సంతకము.

ఫర్వార్డింగ్ ఆఫీసరు యొక్క సంతకము హోదా.

పెద్ద అక్షరములలో పేరు——

తేదీ——

ఆఫీసు స్టాంపు

తేది.....

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ & హెల్తు సర్వీసెస్.

ఆరోగ్యంగా వుండేందుకు మార్గదర్శకులు

డా. రాయ్ (Govt. Regd.) సెక్స్ స్పెషలిస్ట్

(గుప్త వ్యాధి నివారణనిపుణులు) సంప్రదించు వేళలు: ఉ.8-1, సా.4-9.30

రాయ్ మెడికల్ హాల్

ఆలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3

తెలుగు సందేశాలతో

సంక్రాంతి గ్రీటింగ్ కార్డులు

వ్యవధి తక్కువగా వున్నందున మేమే నలసరి మద్రాసునుంచి రిటైలు డీలర్లకు కార్డులను వకలంలో పంపడం కష్టం కావచ్చు. కనుక విజయవాడలో మా కార్డులను రిటైలు డీలర్లకు అమ్మడానికి ఏర్పాటులు చేశాము. మేము ఇచ్చినట్టే వీరు కమీషన్ పద్ధతిపై డీలర్లకు అమ్మగలరు. విజయవాడ పరిసర ప్రాంతాలలోనివారు వెంటనే కార్డులు కావాలంటేస్వయంగాగాని, లేదా మనిషిని పంపిగాని ఈ కింది వారిని కలుసుకోవాలని మనవి.

THE MODERN NEWS AGENCY
(హెడరన్ కేఫ్ సమీపంలో)
Buckinghampet, Vijayawada-2

నేరుగా విజయవాడ వెళ్లలేని వారు, పోస్టులోనే కార్డులు తెప్పించుకోదలచినవారు మాత్రం తప్పక మాకే వ్రాయాలి.

Script Arts
8, State Bank St. P.B. No. 2248
Mount Road, MADRAS-2.

అమెరికా బాంబింగ్‌వల్ల పలువురు కంబోడియన్ పౌరుల మృతి

వాస్తవాలను విదేశాంగశాఖ కప్పిపుచ్చుతున్నదని డెమొక్రాటిక్ ఎం. పి. ఆస్పిన్ విమర్శ

వాషింగ్టన్, జనవరి 12 : కంబోడియన్ రైతులపై అమెరికన్ బాంబింగ్ ప్రభావాలను గురించిన వాస్తవాలను అమెరికా విదేశాంగ శాఖ తెలియజేయలేదని డెమొక్రాటిక్ పార్లమెంటు సభ్యుడు విస్కీ ఆస్పిన్ విమర్శించారు.

అమెరికన్ బాంబింగ్‌వల్ల ఉద్భవించిన కంబోడియాలో యుద్ధంవల్ల 30 వేలమంది మరణించడం కాని గాయపడడం కాని జరిగిందని పరిశీలనవల్ల తేలిందని ఆయన అన్నారు. అమెరికన్ బాంబింగ్‌వల్ల మరి వేలాదిమంది కంబోడియన్‌లు నిస్పందేహంగా నిరాశ్రయులై వుంటారని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికన్ బాంబింగ్‌వల్ల కొద్ది మంది మాత్రమే నిర్వాసితులైనట్టు నిక్సన్ చేసిన ప్రకటనను గురించి ఆయన ప్రస్తావిస్తూ, లక్షలాది మంది అమాయకులైన కంబోడియన్ రైతులపై అమెరికన్ బాంబింగ్‌వల్ల ఫలితాలను గురించిన వాస్తవాలను విదేశాంగశాఖ చెప్పడం లేదన్నారు.

శరణార్థులకు సహాయం చేయవలసిందిగా అమెరికాను కంబోడియా కోరకపోవడం వాస్తవం వచ్చినని అయినప్పటికీ, మందులు సప్లయి చేయాలని కంబోడియా చేసిన విజ్ఞప్తిని అమెరికా త్రోసిపుచ్చిందని ఆయన చెప్పారు.

ఈ శరణార్థులకోసం జపాన్‌నుంచి 17 లక్షల డాలర్లు సహాయం మాత్రం ఇంత వరకు అందినదని ఆయన చెప్పారు.

పాక్ ఆక్రమిత ప్రాంతాల్లోని హిందువులు

50 వేల మంది భారత్ రాక

జైపూర్, జనవరి 12: పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతాలనుంచి, బర్మార్, కచ్ రంగాల్లో యుద్ధ విరమణ రేఖకి ఆవలి ప్రాంతంనుంచి 50 వేల మంది హిందువులు భారత ప్రాంతంలోకి వచ్చివేశారని పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీ మాజీ సభ్యుడు శ్రీ లక్ష్మణసింగ్ సోదా విన్న విలేకరులకు చెప్పారు.

ఈ ప్రాంతాలు పాకిస్తాన్‌కు అప్పగించి వేయబడగలవనే భయంతో ఈ ప్రజలు అక్కడనుంచి తరలివచ్చారని ఆయన అన్నారు. శ్రీ లక్ష్మణ్‌సింగ్, అయూబ్ పాలన కాలంలో పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేశారు.

ఈ శరణార్థులందరికీ శిబిరాలు నెలకొల్పి, ఈ ప్రాంతాలను భారత్ తన ఆదీనంలో వుంచుకొనగలదని హామీ ఇవ్వాలని ఆయన కోరారు.

పాకిస్తాన్‌లోని మైనారిటీలు అన్ని విధాలా అణచివేతకు గురి అవుతున్నారని, యుద్ధ విరమణ తర్వాత ముజాహిద్‌ల చర్యలు ఎక్కువయినవని ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌లో "జైసింధ్" ఉద్యమాన్ని గురించి కూడా ఆయన ప్రస్తావించి, భారత్ దీనికి మద్దతు ఇవ్వాలని కోరారు.

జి. డి. నాయుడు ఫ్రెంచి పాలిష్

విక్రేతలకు, వాడుకదారకు

మా సంక్రాంతి శుభాకాంక్షలు

ఆల్కహాలు కలుపని, లైసెన్సు అవసరము లేని మేలు రకపు జి. డి నాయుడు ఫ్రెంచి పాలిష్ మరియు తిన్నరులను వాడి మీ ఫర్నీచరును అందముగా తయారుచేసుకొనండి. అన్ని రంగుల దుకాణములలోను విరివిగా లభించును.

తయారుచేయువారు

జి. డి. నాయుడు ఫ్రెంచి పాలిష్,

పూదనూరు (తమిళనాడు)

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు

ఆర్. కె. ఏజన్సీస్,

ఫోను నెం. 898, 9/238, ట్యాంక్‌రోడ్, నెల్లూరు-1

సంక్రాంతి బహుమతి పథకము

నేడే-12 వ తేది కడపటి రోజు

మా బంగారు, వీనస్ కమలములు పొదిగిన నగలను కొనుక్కొని సంక్రాంతి పండుగను శుభదాయకముగాను, సంతోషమయముగను చేసుకొనండి.

రు. 250/— ల అంతకు మించిన విలువగల మా నగలను కొనినవారికి కొన్న వగల విలువకు తగు విధముగా ఆకర్షణీయమైన ఒక పెండి వస్తువును ఉచితముగా ఇవ్వబడును.

ఈ శ్రేష్టమైన తరుణమును జారవిడువకండి.

నా దెల్ల

సంపత్తు శెట్టి & సన్

187, N. S. C. బోస్ రోడ్, మద్రాసు—1.

SWASTIK

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ—విజయవాడ సర్కిల్

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు IIIవ క్లాసు అప్రైనర్ రిజిస్ట్రారు అయిన కంట్రాక్టర్ల వద్దనుండి యల్. యస్. కాంట్రాక్టు ఫారములో సూపరింటెండింగు యింజనీరు వారి పర్సనల్ అసిస్టెంటు వారిచే విజయవాడలో నున్న సర్కిల్ ఆఫీసులో తేది 2—2—1972 సాయంత్రము వాయిగు గంటలవరకు తీసుకొనబడును.

టెండర్లు అదేరోజున 4—30 పి.లకు టెండరరు లేక వారి అనుమతి పొందిన ఏజెంటు సమక్షములో తెరువబడును. టెండరు షెడ్యూల్సు ఖరీదు ఒంగోలు డివిజను ఎగ్జిక్యూటివ్ యింజనీరు వారికి జమకట్టిన చలానాలు అప్లికేషన్‌కు జతపరచవలెను.

నం.	పనిపేరు	ధరావత్తు	టెండరు షెడ్యూలు ఖరీదు	సేల్సు టాక్సు	పని పూర్తి చేయు కాలము
1.	ఒంగోలుజిల్లా, కనిగిరి తాలూకా మారెళ్ళ చెరువునకు దిగువ వేలేరుపల్లి గ్రామమున ఎగువన సీరళవాగునకు అడ్డముగా కొత్తచెరువు నిర్మాణపు పని.	రు. 6000	రు.20.00	రు.0.60	12 నెలలు రెండు సీజనులు

టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు తే. 23—1—1972 తేదినగాని లోగా కాని చేరువట్లు సూపరింటెండెంగు యింజనీరు వారి పర్సనల్ అసిస్టెంటు వారిపేర పంపుకొనవలయును. ఆ తేదీదాటి వచ్చిన దరఖాస్తులు సాధారణముగా స్వీకరింపబడవు. అప్లికేషన్ ఫారములో బాటు టెండరు షెడ్యూలు ధర "P.W.D. III Other remittences" కు సేల్సుటాక్సు ధర XII సేల్సుటాక్సు టెండరు షెడ్యూలు ఖరీదు పైన. ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఒంగోలు డివిజను వారికి జమకట్టిన చలానాలు జతపరచవలెను. టెండరు షెడ్యూల్సు తే. 24—1—1972 తేదినుండి తే.29—1—1972 తేదివరకుయివ్వబడును.

(సం) ఎ. వి. రాఘవరావు,
సూపరింటెండింగు యింజనీరు, పి.డబ్ల్యూడి
విజయవాడ సర్కిలు, విజయవాడ. 2

గ్యారంటీ కలిగిన వజ్రాలు, బంగారు నగలు తయారుచేయువారు

వీకమ్‌సీ జ్యూయలర్స్

1898 నుంచి
112, నేతాజీ రోడ్, మద్రాసు-1
ఫోన్ : 31406
123, మౌంట్ రోడ్, మద్రాసు-6
ఫోన్ : 86242
VoG.7

నిరోధ

మీ జీవితానికి ఎంతో సంతోషాన్ని చేకూరుస్తుంది

మరోబిడ్డ అంత త్వరలో కలిగి మీ జీవితాన్ని బీరాకు కలిగించకుండా వుంటే మీ వైవాహిక జీవితం ఎంత హాయిగా వుండగలదో ఆలోచించండి. కావాలంటేవరకు, ఇంకోబిడ్డ కలుగకుండా చేసుకుంటే మీ కుటుంబానికి మీరు చేయాలనుకున్న పథకాలన్నిటిని చేయగలుగుతారు గదా. నిరోధ్ వాడాయంతో ఇప్పుడు మీరు ఇంకో బిడ్డ కలుగకుండా చేసుకోగలరు. అమమత్రిగా, శాస్త్రరీత్యా పెళ్లయిందంటే చాలా మనవుగా, మరకీతంగా పురుషులు వుపయోగించే కండోమ్ కాదుగా అది. కుటుంబ నియంత్రణకుగాను తరతరాలుగా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కుటుంబ నియంత్రణ పద్ధతి. మీకుకూడా ఆనందకరమైన జీవితాన్ని ప్రసాదిస్తుంది. కనుక దీనినిగురించి ఆలోచించండి. మరోబిడ్డ కావాలనుకునేవరకు నిరోధ్ వాడండి. ప్రభుత్వ వసతులద్వారా 15 పైసలకు 3 కాండోమ్‌ల స్వల్పధరకే అన్ని చోట్ల కొనుక్కోండి.

davp 71/134

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులశాఖ (రహదార్లు మరియు భవనములు)

టెండరు నోటీసు నెం. 44/71—72

క్రింద పేర్కొనబడిన పనులకు "లంప్‌సమ్" కంట్రాక్టు పద్ధతిపై గుంటూరు జిల్లా రహదారులు, భవనముల శాఖ, జాతీయ రహదారి పర్యవేక్షణ, సూపరింటెండింగు యింజనీరు వారిచే యీ దిగువ నుదహరించిన పనులకు వాటి పేరుగల సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండి తేది 11—2—72 మధ్యాహ్నము 3 గంటలకు గుంటూరులోని వారి ఆఫీసువద్ద తీసికొనబడును. టెండర్లు అదేరోజున 3—30 గంటలకు తెరువబడును.

టెండరు పెడ్యూలు కోరువారు తాము సీలిచ్చిన పనులకు సరియగు తరగతిలో కంట్రాక్టరుగ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ప్రజాపనులశాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలెను. కంపెనీ కంట్రాక్టర్లు వారి యొక్క ఘనతను, యీ దిగువ పనులలో అనుభవమును ధృవ పరచుచును సూపరింటెండింగు యింజనీరు వారికి సంతృప్తికరమైన దాఖలా చూపవలెను.

క్రమ నెంబరు	పని పేరు	పనికి సంబంధించిన జాతీయ రహదారి నెం. 5 కన్‌స్ట్రక్షన్ బిల్డింగ్సు డివిజన్ నెల్లూరు వారి పరిధిలో పెండరు అమ్మకపు నోటీసు ప్రకారము పని పూర్తి చేయవలసిన కాలము	పెండరు ఫారము వెల	ఇ.ఎం.డి. మొత్తం	పెండరు షెడ్యూలు ఖరీదు (అదనపు పన్ను కలుపకుండా)	పెండరు షెడ్యూలు ఖరీదుపై సేల్సు టాక్సు
1	2	3	4	5	6	7
1.	జాతీయ రహదారి నెం. 5 మద్రాసు కలకత్తా రోడ్డు కి. మీ. 295 నుండి 296 వరకు మరియు కి. మీ. 320 నుండి 332వరకు (మైలు 182 నుండి 183 వరకు మరియు మైలు 198 నుండి 205 వరకు) విశాలపరచుట మరియు బలపరచుట. (బాలన్సు పని. వేడి మిశ్రమ పద్ధతి రెండవ పిలుపు)	ఒంగోలు	రు. పై. 103/—	రూ. 1000/—	18 నెలలు	శీఘ్రపని కావలెను

టెండరు పెడ్యూలు కొరకు దరఖాస్తులు 31—1—72 తేదీ సాయంత్రం 5 గంటలలోగా సూపరింటెండింగు యింజనీరు జాతీయ రహదారి పర్యవేక్షణ (రహదారులు, భవనములు) గుంటూరు—4, వారికి చేరవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు వాల్సు కాలములో సూచించిన విధముగ, ఆయా పనులకు సంబంధించిన మూడవ కాలములో సూచించిన ఎగ్జిక్యూటివ్ యింజనీరు (రహదారి, భవనములు) జాతీయ రహదారి లేక స్పెషల్ బిల్డింగ్సు డివిజన్ వారి శాఖకు "III Other Remittances" పద్దునకు జమ చేసిన చలానా మాత్రము జతచేయవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఏవిధమైన తులలోనూ వాపసు యివ్వబడదు.

టెండరు షెడ్యూలు పై నుదహరించిన సూపరింటెండింగు యింజనీరు వారి కార్యాలయములో తే. 4—2—71 నుండి 8—2—71 వరకు కార్యాలయము పనిచేయు కాలములో పొందవలెను. పోస్టు ద్వారా షెడ్యూలు పంపబడదు.

(సం) కె. యజ్ఞనారాయణ,
సూపరింటెండింగు యింజనీరు,
జాతీయ రహదారి పర్యవేక్షణ, గుంటూరు - 4.

అమ్మకము

1963 సం. మోడలు డాడ్జి లారి A.P.G5770 తేది 16—1—72వ పెదరావూరులో బహిరంగ వేలమున అమ్మబడును. వివరములకు: రవి ఫైనాన్స్ కార్పొరేషన్, పెదరావూరు, తెనాలి తాలూకా.

ఏజెంట్లు కావలెను

శాల్వలు & పర్దింగులు విక్రయించి రు. 500 వరకు ఆదాయం పొందుటకు ఏజెంట్లు కావలెను. బహుమతులు ఆదనం. శాంపిల్స్ ఉచితం. Jindals (APTM), Ludhiana-1.

ఏజెంట్లు కావలెను

చక్కని కమిషన్ పద్ధతిపై గడియారము తుకు ఆర్డర్లు బుక్కు చేయుటకై యేజెంట్లు కావలెను. ఉచిత కేటలాగులు మరియు వివరములకు వ్రాయండి. Sarita & Co., 108/C, Sitaram Podar Marg, Bombay-2.

కావలెను

ముఖ్యమైన ప్రాంతమునందంతా ఎస్.ఎస్.ఎల్.సి. అర్హతలు గల బ్రాంచి మేనేజర్లు కావలెను. జీతం స్కేలు రు. 100—10—150. క్యాష్ సెక్యూరిటీ చాలా ముఖ్యము. స్వంత అడ్రసు, 25 పైసలు పోస్టేజి స్టాంపులు గల కవరు జతపరుచుతూ దరఖాస్తు చేయవలెను. Popular Finance Trading Corporation, Tuticorin-3.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ

నోటీసు

కడపజిల్లా అటవీ శాఖకు చెందిన తాటి వంటచెరుకు కూపుల గుత్తులున్ను (లీజులు) రేల, తంగేడుచెక్క గుత్తలున్ను (లీజులు) 1972—73వ సంవత్సరమునకుగాను కడప జిల్లా అటవీ శాఖాధికారి వారి కార్యాలయ ఆవరణమునందు 1972వ సంవత్సరము ఫిబ్రవరి 16వ తారీఖున ఉదయం 11 గంటలకు కడప జిల్లా అటవీశాఖాధికారి వారిచే గాని వారిచే నియమింపబడిన వారిచేగాని, బహిరంగముగా వేలము చేయబడును.

వేలము యొక్క షరతులను గూర్చియున్ను వేలము చేయబడు గుత్తల (లీజు యూనిట్లు)ను గూర్చియున్ను పూర్తి వివరములు కడప జిల్లా అటవీశాఖాధికారి వారివల్ల పొందవచ్చును.

(సం) యస్. ఎ. ఖుద్దుస్,
జిల్లా అటవీ శాఖాధికారి. కడప.

క్రాఫ్ట్‌మెన్ కోర్సులు

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే జరుపబడు అగ్రికల్చర్‌లోయర్, హాయ్యర్ గ్రేడు పరీక్షలకు తెలుగులో 3 నెలలు శిక్షణ. ఈ కోర్సు ప్యాస్టివారు అగ్రికల్చరల్ డిపార్టుమెంటులోను, హైస్కూలు నందు పంచాయితీ సమితులలోను, క్రాఫ్ట్ టీచర్స్ ఫీల్డ్‌మన్‌గను పనిచేసి నెలకు రు 150 నుంచి 250 వరకు జీతము పొందవచ్చును. అర్హత 8వ తరగతి ప్యాసు, ఎస్. ఎస్. ఎల్. సి., పి. యు. సి., మెట్రిక్ ప్యాసు లేక ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగము గ్యారంటీ. హాస్టలు కలదు. వయస్సుతో నిమిత్తము లేదు. అనంతపూర్, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, హైదరాబాద్, వరంగల్లు, కడప, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం మొదలగు సెంటర్సులలో పరీక్షలకు హాజరుకావచ్చును. వివరములకు అప్లికేషనుకు రు. 1—50 ఎం. ఒ. చేసి పొందవచ్చును.

(ప్రిన్సిపల్, M. వెంకటరమణ)
టెక్నికల్ టీచర్సు ట్రైనింగ్ సెంటర్,
మెయిన్ రోడ్, రాజోలు, తూ. గో. జిల్లా.



హౌసింగ్ ఇంజనీరు వారి కార్యాలయము,

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు

గృహకల్ప, ముఖరంజాహి రోడ్, హైదరాబాదు-1.

టెండరు నోటీసు

కంట్రాక్టు ఫారము K—1 (లంప్సమ్)

ఈ క్రింద తెలుపబడిన పనులకు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు యందు తగిన వర్గములందు రిజిస్టరైన మరియు అనుభవము గల కంట్రాక్టర్లు మరియు ఫరములనుండి యీ క్రింది సంతకముదారునివే ఒక్కొక్క పనికి విడి విడిగా సీల్డు టెండర్లు ఆందుకొనబడును. టెండర్లు తేది 31—1—72 సా. 3 గంటలవరకు అందుకొనబడి, అదే దినము సా. 4 గంటలకు ఆ సమయమునందు హాజరైయుండు కంట్రాక్టర్ల యెదుట తెరువబడును.

వరుస నెంబరు	పని వివరము	టెండరు డాకుమెంట్లకై దరఖాస్తు దాఖలు చేయవలసిన ఆఖరు తేదీ	కంట్రాక్టు మొత్తం	ఇ.ఎం.డి. మొత్తం	టెండరు షెడ్యూలు ఖరీదు (అదనపు పన్ను కలుపకుండా)	పని పూర్తి కావలసిన కాలం
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
1.	జిఆర్. నెం. 1 విశాఖపట్నమునందు 'బి' టైపు గృహములు 8 నెంబర్లు మరియు 'ఏ' టైపు గృహములు 3 నెంబర్లు నిర్మించుట	16—1—72	రూ. 1,62,070	రూ. 4052	రు. పై. 21- 20	9 నెలలు
2.	జిఆర్. నెం. 2 విశాఖపట్నమునందు 'బి' టైపు గృహములు 8 నెంబర్లు మరియు 'ఏ' టైపు గృహములు 3 నెంబర్లు నిర్మించుట	18—1—72	1,62,070	4052	21 20	9 నెలలు

1. టెండరు డాకుమెంట్లు ఖరీదుక్రింద లెక్కముగా లేక మనియార్డరుగా చెల్లింపులో పంపబడి టెండరు డాకుమెంట్ల కొరకు పంపు దరఖాస్తులు తేదీ 18—1—1971 వరకు అందుకొనబడును. అదనంగా డబ్బు రు. 5—00 పంపితే, టెండరు డాకుమెంటు పోస్టుద్వారాకూడా కంట్రాక్టర్ల కోరికపై పంపబడును. ఈ పోస్టులు ఖర్చు డబ్బును టెండరు డాకుమెంటు ఖరీదుతో చేర్చి పంపవలెను.
2. టెండరు షెడ్యూళ్ళు తేదీ 20—1—72 నుండి 25—1—72 వరకు నస్సయి చేయబడును.
3. ఇతర వివరములు కావలసినవారు యీ క్రింది సంతకముదారు ఆఫీసునుండి ఆఫీసు దినములలో ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.
4. ఇ.ఎం.డి. మొత్తము కాల్ డిపాజిట్ రశీదు లేక డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో రీజనల్ హౌసింగ్ ఇంజనీరు నెం. 1, ఎ. పి. హౌసింగ్ బోర్డు, హైదరాబాద్‌వారికి, స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ యొక్క బాంచీలలో దేనియందైననూ చెల్లింపునట్లుగా పంపవలెను.
5. తగిన ఇన్‌కంటాక్సు అధికారినుండి పొందిన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును టెండరుతో జతపర్చి పంపవలెను.
6. టెండర్లతో యీ

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీమతి గాంధిపర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 12: ఆంధ్రప్రదేశ్ పైనూరు, ఒరిస్సాలలో రెండు రోజులు—ఫిబ్రవరి 2, 3 తేదీలలో పర్యటించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తాత్కాలికంగా నిశ్చయించుకున్నారు. ప్రధాని పర్యటన కార్యక్రమం వివరాలు త్వరలోనే బయటకు చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం సమావేశం అనంతరం ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రధానిని విడిగా కలిసికున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ వాతావరణంపై తమ అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి వివరించినట్లు తెలుస్తున్నది. శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మంచి మెజారిటీతో గెలుపొందగలదన్న విశ్వాసంతో ముఖ్యమంత్రి ఉన్నారు.

ప్రధానితో చెన్నారెడ్డి భేటీ

అనంతరం ప్రధానమంత్రి కోరిక పై శ్రీమతి గాంధిని ఆంధ్ర ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి కలిసికొన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ విజయావకాశాలను గురించి వీరు చర్చించినట్లు తెలుస్తోంది.

శ్రీ సంజీవయ్య ఆరోగ్య పరిస్థితి

న్యూఢిల్లీ, జనవరి 12: కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్య ఆరోగ్య పరీక్ష నిమిత్తం ఇక్కడి అఖిలభారత వైద్యశాస్త్ర అధ్యయన సంస్థలో చేరారు.

శ్రీ సంజీవయ్య ఆరోగ్యం రెండునెలలుగా అంతగా బాగులేదు. ఆంధ్రప్రదేశ్ అడ్‌హాక్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు మహమ్మద్ ఘౌస్మాంబుల్, ప్రధాన కార్యదర్శులు టి. రంగారెడ్డి, శ్రీ ఎ చక్రపాణి నిన్న సాయంకాలం యీ సంస్థకు వెళ్ళి శ్రీ సంజీవయ్యనుపరామర్శించారు. శ్రీ సంజీవయ్య యీ సంస్థలో 4, 5 రోజులు వుంటారు

ఆఫ్ఘనిస్తాన్ దేశాలను పాకిస్తాన్ బెదిరింపు

బంగ్లాదేశ్ ప్రతినిధులకు అనుమతి ఇస్తే, సంస్థ నుంచి పాకిస్తాన్ వైదొలగుతుందట

కైరో, జనవరి 12: 'యూరు బెంగాల్' బృందాన్ని బంగ్లాదేశ్ ప్రతినిధి వర్గంగా ఆఫ్రో—ఆసియన్ సంఘీభావ మహాసభ గుర్తించినట్లయితే అనలు ఈ సంస్థనుంచే తమ దేశం వైదొలగగలదని పాకిస్తాన్ ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ మహమ్మద్ ఆలీ ప్రకటించారు.

మొన్నటి మహాసభ కార్యక్రమాలను బహిష్కరించిన తర్వాత పాక్ ప్రతినిధి వర్గం నిన్న మహాసభకు వచ్చింది.

బంగ్లాదేశ్ పరిశీలకులకు అనుమతి ఇచ్చిన విషయమై తాను మహాసభలో ప్రసంగించి ఆ వెంటనే బయటకు రాగలనని పాక్ ప్రతినిధి వర్గ నాయకుడు అన్నారు.

మహాసభ విర్వాహకులు చేసిన విజ్ఞప్తి ఫలితంగా నిన్న సభకు తమ ప్రతినిధివర్గం హాజరైనదని ఆయన చెప్పారు.

ఈ మహాసభకు 63 దేశాల ప్రతినిధులు హాజరైనారు.

కె. డి. మాలవీయ ప్రసంగం

బంగ్లాదేశ్ వాస్తవికతను అన్ని దేశాలు గుర్తించాలని ఆఫ్రో—ఆసియన్ సంఘీభావ మహాసభలో భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కె. డి. మాలవీయ విజ్ఞప్తి చేశారు.

మొన్న రాత్రి జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంకా యిలాచెప్పారు.

బంగ్లాదేశ్ విముక్తి కావాలని ఆ దేశ ప్రజలు వాంఛించిన విషయాన్ని ఎవరూ కాదనలేరు. తుదకు పాక్ పాలకులు కూడా కాదనలేని సత్యం. షేక్‌ముజిబుర్ రెహమాన్‌ను విడుదల చేయడం నమునితమన్నవిషయాన్ని భుట్టో కూడా గుర్తించారు.

తన ప్రజలకు ముజిబ్ నాయకుడు. బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్య, ప్రజాస్వామ్య శక్తులు పటిష్ఠంగాకలవడంలో ఎలాంటిసందేహంలేదు.

వెయ్యేళ్ల వరకు యుద్ధం చేస్తానని భుట్టో బెదరించారు. కాని మేము అలా అనలేము.

భారత్‌కు తీవ్రమైన ముప్పు వాటిల్లిన సమయంలో బంగ్లాదేశ్‌లోకి సైన్యాలను పంపించవలసి వచ్చింది. భారత్‌కు ఏర్పడిన ప్రమాదం మరి యే దేశానికి వచ్చినా ఆ దేశ ప్రభుత్వం కూడా ఇలాంటి చర్యనే తీసుకుంటుంది. పాక్ పాలకులు మతం పేర మారణహోమం తలపెట్టినందునే ఈ పరిణామాలు సంభవించాయి.

భారత్, బంగ్లాదేశ్ ప్రజలను భయపెట్టడానికి అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రయత్నించారు. కాని రష్యా అండతో భారత్, బంగ్లా ప్రజలు విజయాన్ని సాధించారు.

ఇజేరీ దురాక్రమణను వ్యతిరేకంగాపోరాడుతున్న అరబ్ ప్రజలకు భారత్ మద్దతు కొనసాగుతుంది. వియత్నామ్, ఆఫ్రికా ప్రజల విముక్తి పోరాటాలను కూడా భారత్ బలపరుస్తున్నది.

పాకిస్థాన్ నిష్క్రమణ

ఆఫ్రోఏషియా సంఘీభావ మహాసభనుంచి నిన్న పాక్ ప్రతినిధివర్గం వాకౌట్ చేసింది.

బంగ్లాదేశ్ ప్రతినిధులు పరిశీలకుల హోదాలో హాజరు కావడానికి మహాసభ అనుమతించినందుకు నిరసనగా పాకిస్తాన్ వాకౌట్ చేసింది.

పాకిస్తాన్ తన వాదాన్ని వినిపించడానికి సభకు హాజరు కావాలని మహాసభ అధ్యక్షుడు మహమ్మద్‌జయ్యాత్ విజ్ఞప్తి చేసినా పాక్ ప్రతినిధివర్గం హాజరైంది.

బంగ్లాదేశ్ ప్రతినిధివర్గం హాజరు కావడానికి అనుమతించడమంటే పాకిస్తాన్‌లో భాగమైన ఒక ప్రాంతంపై భారత్ చేసిన దాడిని, అక్కడ భారత సైన్యాలు వుండడాన్ని మహాసభ అంగీకరించినట్లు అయినదని పాక్ ప్రతినిధివర్గం నాయకుడు మహమ్మదాలీ మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

మహమ్మదాలీ ప్రసంగం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వున్నదని బంగ్లా ప్రజల న్యాయమైన హక్కులను ఇది నిరాకరిస్తున్నదని కొన్ని ఆసియా దేశాల ప్రతినిధులు వ్యాఖ్యానించారు.

చివరకు భుట్టో కూడా బంగ్లాదేశ్ వాస్తవికతను గుర్తించారని ఇతరులు కూడా వాస్తవిక దోరణి ప్రదర్శించగలరని ఆశిస్తున్నామని శ్రీలంక ప్రతినిధివర్గ సభ్యులొకరు అన్నారు.

బంగ్లాదేశ్‌ను ఒల్గేరియా గుర్తింపు

సోఫియా, జనవరి 12: బంగ్లాదేశ్‌ను స్వతంత్ర సార్వభౌమత్వం గల దేశంగా బల్గేరియా నిన్న గుర్తించింది. బల్గేరియా అధ్యక్షుడు తోడార్ జిక్‌కొవ్ నిన్న ఇక్కడ ఈ విషయాన్ని ప్రకటించారు.

ఈయన బంగ్లా అధ్యక్షుడు షేక్ ముజిబుల్ రహ్మాన్‌కు ఒక సందేశం పంపుతూ బంగ్లాదేశ్‌తో దౌత్య సంబంధాలు నెలకొల్పుకొనడానికి తాము నిర్ణయించామని పేర్కొన్నారు.

ముజిబ్ ప్రకటనపై పాక్ మౌనం

రావల్పిండి, జనవరి 12: పాకిస్తాన్‌లో బంగ్లాదేశ్‌కు ఇక ఎట్టి సంబంధాలు ఉండబోవని డాకాలో ముజిబుర్‌రహ్మాన్ చేసిన ప్రకటనపై పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్యానించడానికి మొన్న రాత్రి నిరాకరించారు.

అమెరికా సహాయం ఆగిపోయినా, ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా కేంద్రప్రభుత్వం చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 12: అమెరికా నుంచి రాగలవనుకున్న ప్రణాళికేతర సహాయం నిలిచి పోవడంవల్ల కొన్ని ప్రధాన రంగాలలో తీసుకున్న చర్యలు దెబ్బ తిన్నప్పటికీ, భారత దేశానికి అమెరికా సహాయం నిలిపి వేయడం వల్ల ఆర్థిక వ్యవస్థ దెబ్బతినకుండా కేంద్రప్రభుత్వం తగు చర్యలను తీసికొంటోంది.

పాకిస్తాన్‌తో యుద్ధం సందర్భంగా అమెరికా ఆర్థిక సహాయాన్ని నిలిపివేసినప్పటికీ సహాయం చేసే ఇతర దేశాలన్నీ అమెరికా నిర్ణయం ప్రభావం ఉండదనే భావిస్తున్నామని అధికార ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

జపాన్, భారతదేశాల మధ్య సహాయానికి సంబంధించిన ఒప్పందాలపై సంప్రదింపులు జరిగాయి కాని అమెరికా ఆర్థిక సహాయాన్ని నిలిపి వేసిన తర్వాత యీ సంప్రదింపులు వాయిదా పడ్డాయి. అయితే ఇప్పుడే చర్చలను తిరిగి కొనసాగించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు జపాన్ తెలియజేసింది.

తమ నిర్ణయంవల్ల ప్రణాళికా పథకాలకు ఇచ్చే సహాయం తెచ్చుతినదని అమెరికా అధికారులు తెలియజేశారని కూడా ఆయన చెప్పారు. కాని ప్రాజెక్టేతర ఋణాలకు సంబంధించి గతంలోనే మంతనాలు జరిగిన తరువాత ఒప్పందాలను ఆమలు చేయబడునని అమెరికా భావిస్తోంది.

దేశానికి గల విత్త పరిస్థితి గతంతోకన్నా మెరుగుగా ఉంది. ఇదివరకే యీ నిధులు 71.8 కోట్ల డాలర్లు ఉండగా, 1971 డిసెంబర్ ఆఖరు నాటికి యీ నిధులు రు. 117 కోట్ల డాలర్లకు పెరిగాయి. 45 కోట్ల డాలర్ల మేరకు ఋణాలను పూర్తిగా చెల్లించడం జరిగింది.

వచ్చే మొదట్లోనే పోగు, మనకు అమెరికా ఇచ్చే నికర సహాయం 35 నుంచి 37.5 కోట్ల డాలర్ల వరకు ఉంటుంది. దీనిలో మన దేశం 19.5 కోట్లు తీసుకుంది. మిగిలిన దానిలో 10.6 కోట్ల డాలర్లమేరకు ఇదివరకే ఋణాలకు సంబంధించిన పత్రాలను జారీ చేశారు. కాని సహాయాన్ని నిలిపి వేసిన తర్వాత ఋణాలకు సంబంధించిన పత్రాలను ఇవ్వక పోవడంవల్ల దాదాపు 8.7 కోట్ల డాలర్ల విలువగల దిగుమతి లైసెన్సులు దెబ్బ తింటున్నాయి. ఈ లైసెన్సులను ఇదివరకే జారీచేశారు. ఈ లైసెన్సులు ఎరువులకు, భారత్‌లో అమెరికా పెట్టుబడి ఫ్యాక్టరీలకు విడిభాగాల, పరికరాలకు, స్క్రాప్‌ప్రింట్‌కు విమానాల విడిభాగాలకు సంబంధించినవి.

కెనడా, బ్రిటన్ వంటి దేశాలనుంచి సహాయం లభించే దాన్ని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. బ్రిటన్ 4.5 కోట్ల పౌండ్ల స్టెర్లింగ్ ఇవ్వడానికి ఇదివరకే అంగీకరించింది. ఇప్పుడే మొత్తం 5.4 కోట్లు కావచ్చు.

భారత్ అల్యూమినియం ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం చేసికోవడంవల్ల, ఈ ఏడాది రష్యా సహాయం ఎక్కువగానే ఉంటుంది. వినియోగించకుండా ఉన్న రష్యా సహాయం మొత్తంలో 20 కోట్ల డాలర్లకు పైగా లభించవచ్చు.

ఈ ఏడాది దిగుమతులు 30 శాతం హెచ్చవచ్చని ప్రతినిధి చెప్పారు. వచ్చే ఏడాది బడ్జెట్‌లో లోటు హెచ్చుగా ఉండవచ్చు గాని కొన్ని పత్రికలలో వచ్చినట్లు యిది రు. 550 కోట్ల మేరకు ఉండదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ వెంటనే గుర్తించాలి

అస్గర్‌ఖాన్ ప్రకటన: ముజిబ్‌ను కలిసికొనేందుకు పాక్‌నాయకులను భుట్టో అనుమతించలేదని వెల్లడి

కరాచీ, జనవరి 12: బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ ఇక ఎంతమాత్రం ఆలస్యం లేకుండా గుర్తించాలని పాకిస్తాన్ సైన్యానికి దళం మాజీ అధిపతి, పాకిస్తాన్ సంఘీభావ ఉద్యమ పార్టీ నాయకుడు ఎయిర్‌మార్షల్ అస్గర్‌ఖాన్ నిన్నటియాత్రికుడు పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

ఇందువల్ల తూర్పు పాకిస్తాన్ ప్రజల హృదయాలను మరల చూరగొనగలమని, ఆ ప్రజలతో మైత్రిపూర్వక, సోదరభావ సంబంధాలను మామూలు స్థితికి తెచ్చుకొనేందుకు దారి ఏర్పడగలదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ గుర్తింపు సమస్యకు సంబంధించిన తమ అభిప్రాయాలు వ్యక్తిగత మైనవే కాని పార్టీ అభిప్రాయం కాదనీ, ఈ విషయాన్ని తమ పార్టీ తర్వాత పరిశీలిస్తుందనీ ఆయన చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌ను మరల ఆక్రమించడానికి అలోచిస్తే ఏర్పాటు ప్రయత్న మైనా పాకిస్తాన్‌కు వినాశకారి కాగలదని ఆయన హెచ్చరించారు.

దేశంలోని యీ ప్రాంతం సమగ్రతను పరిరక్షించుకోవడానికి మనమంతాకలసి కృషి చేయాలనీ, స్వాతంత్ర్య దేశంగా బంగ్లాదేశ్ అవతరించిందన్న యదార్థ విషయాన్నిగుర్తించాలనీ ఆయన అన్నారు.

పాకిస్తాన్ సమైక్య దేశంగా ఉండడానికి వీలులేని పరిస్థితులను కావాలని సృష్టించారని యూహ్యాఖాన్‌పై శ్రీ అస్గర్‌ఖాన్ ఆరోపించారు.

బంగ్లాదేశ్ నాయకులు షేక్‌ముజిబుర్ రహ్మాన్ విడుదలకుముందుఆయనను పాకిస్తాన్ నాయకులు కలిసికొనడాన్ని కావాలని శ్రీ భుట్టో నిరోధించారని, అలా నిరోధించబడిన వారిలోతానుకూడాఉన్నా పనిలయిపోవలసిన్నారు.

పాకిస్తాన్‌లో సైనిక శాసనాన్ని ఎత్తివేసి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించవలసి నదిగా ఆయన భుట్టోను కోరారు.

దేశంలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడాలని భుట్టో యిదివరలో గొంతెత్తి చెప్పారని, కాని ఆయన అధ్యక్ష పదవిని స్వీకరించిన అనంతరం సైనిక శాసనాన్నిఎత్తివేసి, ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడానికి సంకోచిస్తున్నారని ఆయన అన్నారు.

చెరుకు ధర: రైతులవిజ్ఞప్తి

విజయవాడ, జనవరి 12: ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదార్ల సంఘ కార్యవర్గం ఉపాధ్యక్షులు పుల్లెల పద్మనాభరావుగారి అధ్యక్షతన సమావేశమై క్రింది తీర్మానములను ఏకగ్రీవంగా ఆమోదించి, వానిపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొనవలసిందిగా కోరింది.

1971—72 సీజనుకు చెరకు అంగీకృత కనీస ధర టన్ను 1కి రు. 90—లు (9.4 శాతం దిగుబడి) చెల్లించుటకు, స్వేచ్ఛా మార్కెట్టులో అమ్మే సందర్భాలకు వచ్చే అదనపుసొమ్మును 71 డిశంబరు 5,6 తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన త్రైపాక్షిక సమావేశంలో అమోదించిన ప్రతిపదికన్నైన రైతులు, మిల్లర్లచెరిసగం వంతున తీసుకొనుటకు, ఎక్సరుజు రిజిటులో సగం రైతులకు చెల్లించుటకు అంగీకరించుతూ జనవరి 25వ తేదీలోగా మిల్లు యజమానులు ఒక ప్రకటన చేయవి వక్కలో అందుకు నిరసనగా చెరకు సప్లయిని విలువుదల చేయవలసినదిగా రాష్ట్ర కార్యాచరణ సంఘం చెరకు రైతులకు ఒక తీర్మానం ద్వారా విజ్ఞప్తి చేసింది.

ఈ ప్రతిపదికపై చెరకు ధరను గూర్చి జనవరి 25వ తేదీలోగా ఒక ఒప్పందం కుదిర్చేందుకు అవసరమైన సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది.

చెరకు ధరను యింతమిద్దంగా తేల్చకపోవడం వల్లనూ, ఎగ్రిమెంటు ప్రకారం రైతుపక్షంగా చేయాల్సిన టన్నులనే గాక, ఎగ్రిమెంటులో పేర్కొన్న పరిధిలోని చెరకు నంతటినీ సప్లయి చేయాలనీ మిల్లు యజమానులు నిర్బంధాలు విధించుటవల్లనూ దేర్పడిన పరిస్థితిలో రైతులు చెరకును యితరవిధాల ఉపయోగించుట జరిగితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని మిల్లర్లు రైతులకు జారీ చేస్తున్న ఆక్రమ నోటీసులు చెల్లవనీ, ధరల విషయమై ఒక ఒప్పందం కుదిరే వరకు చెరకు సప్లయిని గూర్చి రైతులకు ఫ్యాక్టరీలకు లోగడ జరిగిన ఎగ్రిమెంటులో అనులు జరుపడానికి ఫ్యాక్టరీలకు అధికారం కలదని మరొక తీర్మానంలో వివరించింది.

రాష్ట్ర ప్రభుత్వం బెల్లంపై విధించిన అప్పు ఆంక్షలను తొలగించి, బెల్లం రవాణా త్వరిత గతిని జరుగుటకు, కేంద్ర ప్రభుత్వం తగు రైల్వే వేగనులను ఏర్పాటు చెయ్యవలసిందిగా ఇంకొక తీర్మానంలో కోరారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చక్కెర ధర నిర్ణయం విషయాలలో సమగ్ర చర్యలు తీసుకొనకపోవుటచే చక్కెర ధరవరలు స్థిరపడుట లేదు. కావున చక్కెర ధర స్వేచ్ఛా మార్కెట్టులో క్వింటాలు రు. 230—లకు కేంద్రప్రభుత్వ సూచన ప్రకారం క్రమబద్ధం చేయాలని కోరారు.

1966వ సంవత్సరపు కేంద్రచెరకుకంట్రోలు ఆర్డరు రద్దు అయ్యాకనే అంగీకృత ధర అనే వ్యవస్థను ఆంధ్రప్రదేశ్‌లో చెరకు మిల్లులు ఎగ్రిమెంటులో చేర్చాలని ప్రభుత్వాన్నికోరుతూ ఆవిధంగా మార్పు జరగేవరకు ప్రస్తుత సమగ్ర ఎగ్రిమెంట్లన్నీ పరిత్రాలు చేయవద్దని రైతులకు ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో ఈ క్రింది సంఘ నాయకులు పాల్గొన్నారు. శ్రీయుతులు బండి వెంకటకృష్ణయ్య, పుట్టగుంటి శివరావు, కృష్ణయ్య, ఎ. కె. ఆర్. బి. కోటేశ్వరరావు (ఉపయోగాల ఫ్యాక్టరీ), కె. వి. సత్యనారాయణ, కలగరరాజారావు, ధర్మరాజు, రామారావు, నేని సిద్ధప్ప, యం. భానుమూర్తి (శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ చెరకు రైతులసంఘం), సత్యనారాయణ, (సామర్లకోట ఫ్యాక్టరీ), విశ్వనాథం (తణుకు ఫ్యాక్టరీ), స్వామి (ఏటి గోపాల ఫ్యాక్టరీ) గార్లు.

ఫకూనిస్తాన్ సమస్యపై ఆఫ్ఘన్‌రాజుతో భుట్టో చర్చ

ఉభయదేశాల మధ్య బెడిసివున్న సంబంధాలు మెరుగుపరుచుకోడానికి కూడా యత్నం

కాబూల్, జనవరి 12—పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీభుట్టో నిన్న కాబూల్ సందర్శించి ఆఫ్ఘన్‌రాజు మహమ్మద్‌జహీర్‌షాతో ఫకూనిస్తాన్ తదితర సమస్యలపై సంభాషణలు జరిపారు

ఆఫ్ఘన్‌రాజుపట్ల తనకుగల గౌరవాన్ని వెల్లడించడానికి భుట్టో ఒక్కడుకు వచ్చారని ఆఫ్ఘన్ విదేశాంగ శాఖ వర్గాలవారు అన్నారు.

భారత ఉపఖండంలో ప్రస్తుత పరిస్థితులను భుట్టో, ఆఫ్ఘన్‌రాజుకు వివరించారని, ఉభయ దేశాల మధ్యగల సమస్యలపై కూడావారు చర్చించారని ఈ వర్గాలవారు చెప్పారు.

పాక్ సర్వసత్తాకు పరిపూర్ణత భద్రతకు హామీ వుండేందుకుగాను భుట్టో కాబూల్ వెళ్లి చర్చలు జరిపారని రావల్పిండిలో దవుత్య పరిశీలకులు భావిస్తున్నారని రాయిటర్ వార్తా సంస్థ వెల్లడించింది

పాకిస్తాన్ సరిహద్దులోగల ఆఫ్ఘనిస్తాన్‌తో 1947లో జరిగిన భారత్ విభజన కాలం నుంచి పాకిస్తాన్‌కు విభేదాలు ఏర్పడినవి. అందుచేత సంబంధాలను మెరుగు పరుచుకొనాల్సిన ఉద్దేశం కూడా భుట్టోకు వున్నది.

పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌కు మధ్య ఫకూనిస్తాన్ అనేది ప్రధాన సమస్య. ఈ ఫకూనిస్తాన్ అనేది ఒప్పాలు చేయబడితే దీనిలో పాక్‌నాయువ్య సరిహద్దు రాష్ట్రంలోని వికాల ప్రాంతాలు బలూచిస్తాన్ రాష్ట్రంలోని కొంత భాగం దానిలో వుంటాయి. పైగా అరేబియా సముద్ర తీరానగల ఒక పోడవైనను కూడా ఆఫ్ఘనిస్తాన్‌కు అప్పగించవలసి వుతుంది.

ఇదిలా వుండగా ఇరాన్‌రాజు శనివారంనాడు రావల్పిండిస్తున్నారు. ఆయన ఆరు రోజులు వుండి భుట్టోతో పాక్ సరిహద్దుల భద్రత గురించి చర్చలు జరుపుతారట.

పాకిస్తాన్ సంక్షోభ స్థితిలోవున్నప్పుడు ఆఫ్ఘనిస్తాన్, ప్రభుత్వం, ప్రజలు, రాజు తమ పట్ల సానుభూతితో వున్నందుకు కృతజ్ఞతలు తెలుపడానికి భుట్టోకాబూల్ వెళ్ళారని పాక్ రేడియో ప్రకటించింది.

కాబూల్‌లో నిన్న జరిగిన సమావేశంలో భుట్టో తోపాటు కాబూల్‌లోని పాక్‌రాయబారి పాక్‌విమాన దళాధిపతి ఎయిర్‌మార్షల్ అబ్దుల్‌రహీమ్‌ఖాన్‌లు పాల్గొన్నారు.

ఆఫ్ఘన్‌రాజు జహీర్‌షాతోపాటుగా ప్రధాన మంత్రి, విదేశాంగమంత్రి దవ్వులో పాల్గొన్నారు.

మద్రాసు విజయవాడ రైలుమార్గం విద్యుదీకరణ కార్యాలయం

ఇం ధలోనే నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 12: ఆంధ్రప్రదేశ్ పురపాలక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు నిన్న మధ్యాహ్నం రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ ఖురేషీని కలుసుకుని మద్రాసు— విజయవాడ రైలుమార్గం విద్యుదీకరణ కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాన కార్యాలయాన్ని మద్రాసులో నెలకొల్పాలన్న నిర్ణయాన్ని పునః పరిశీలించి ఆంధ్రలో ఎక్కడో ఒకచోట ఏర్పాటు చేయాలని కోరారు.

సాయంత్రం రైల్వే బోర్డు అధ్యక్షులు శ్రీ బాలిగాను కూడా మాణిక్‌రావు కలుసుకుని ఈ వ్యవహారాన్ని గురించి క్షుణ్ణంగా చర్చించారు. ఈ విషయాన్ని కూలంకషంగా పరిశీలిస్తామని శ్రీ బాలిగా రాష్ట్ర పురపాలక వ్యవహారాల మంత్రికి హామీ ఇచ్చినట్లు తెలిసింది.

మద్రాసు— విజయవాడ రైలుమార్గం విద్యుదీకరణకు రైల్వేమంత్రిత్వ శాఖ ఇది వరకే మంజూరు చేసింది. కొద్ది నెలల్లో పని కూడా ప్రారంభమవుతుంది.

ఈ విషయాన్ని గురించి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రైల్వే మంత్రిత్వ శాఖతో తానే స్వయంగా మాట్లాడాలని కోన్నారు. కాని ప్రదేశ్ కాంగ్రెసు నిర్వాహక సభకు సమావేశం వల్ల ఆయనకు తీరిక లేనందున శ్రీ మాణిక్‌రావును పంపారు.

రాష్ట్రంలో ఈ ఏడు పంట స్థితి

అంచనాలుగురించి ఇప్పుడేమీ చెప్పలేమని ముఖ్యమంత్రి అభిప్రాయం

హైదరాబాద్, జనవరి 12: రాష్ట్రంలో దుర్వర్షం కారణంగా ఈ ఏడాది పంట తగినంత లేకపోవటం గమనించక తప్పదనీ ఈ ఏడాది పంట గురించి అంచనాలు వచ్చిన తరువాత ఎంతవరకు రాయితీలు యివ్వగలమని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ ఏడాదిపంట అంచనాలు గురించి కేంద్ర ఆహార సంస్థ ఇచ్చిన అంచనాలు గురించి పత్రికా ప్రతినిధులు అడుగగా తెలియజేశారు.

వర్షాభావ పరిస్థితులు కొన్ని తాలూకాలలో పంట పోయిన జిల్లా ప్రాంతాలలో పంట కొంత బాగానే ఉండినదనీ చెప్పుచున్నారనీ, పంట బాగా ఉన్నచోట్ల ఉత్పత్తి మార్కెటింగు పరిస్థితి ఆలోచించవలసి ఉన్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

దవి పంటల అధ్యక్షులు శ్రీ కలిపిల మూర్తి ప్రకాశరావు తెలియ జేశారు.

బంగ్లాకు రు 25 కోట్ల విలువ మేరకు భారత్‌చే ఉచితంగాసామగ్రిసప్లై

ఢాకా, జనవరి 12: రు. 25 కోట్ల విలువచేసే ముడిసరుకులు, ఉక్కు, ఎరువులు, పెట్రోలియం, ఇతర వస్తువులనుగ్రాంటుగా బంగ్లాదేశ్‌కు సరఫరా చేయడానికి భారత దేశం అంగీకరించినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న రాత్రి వెల్లడించారు.

ఇదిగాక,ఏజెన్సీలక్షలపోసులు (స్టెర్లింగ్‌లకు) సమానమైన మొత్తాన్ని విదేశీ మారకద్రవ్యం రూపంలో ఋణం యివ్వడానికి కూడా భారతదేశం అంగీకరించినట్లు ఆయన తెలిపాడు.

బంగ్లాదేశ్ పారిశ్రామిక, వ్యాపారాయిక రంగాల పునరుద్ధరణపై భారత, బంగ్లాదేశ్ అధికారుల మధ్య నిన్న ఇక్కడ జరిగిన చర్చల ఫలితంగా యీ నిర్ణయాలు జరిగాయి.

బంగ్లాదేశ్‌కు సత్వర అవసరాలను దీర్ఘకాల అవసరాలను గురించి కూడా పరిశీలించారు.

శరణార్థుల పునరుద్ధరణకు భారతదేశం యిదివరలోనే చెప్పుకోతగ్గ హెచ్చు మొత్తాన్ని సహాయం చేసింది. ఈ విషయంలో మరి కొంత సహాయం చేయగలమని భారత్ హామీ ఇచ్చింది.

పింగళి శ్రద్ధాంజలి సభ

విజయవాడ, జనవరి 12: భారతీయ విజ్ఞాన సమితి తరపున స్థానిక గాంధిజనారలోని శ్రీ శ్రీనివాసబాలవిద్యాలయంలో పింగళి శ్రద్ధాంజలి సభజరిగింది. ఈ సభకు శ్రీ జి. కృష్ణ అధ్యక్షత వహించారు.

శ్రీ విన్నకోట మాధవరావు శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారి ఉదాత్తతను వివరించారు. పరవాదారస్వధావుడ్డి, విమల మనస్కుడ్డి, విశుద్ధ కవితాశీలంకలిగి, ఆంధ్ర కవితాలోకానికి అజరామరఖ్యాతి నార్జించిపెట్టిన అంటకవి తారలలో కాలజయికి కూడా రాలి పోయిందని (ఒకటి కాటూతివాతితో రాలి పోయింది)అన్నారు.

శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పరభుత్వోద్యోగి, సున్నితవ్యాపారయుడు శ్రీ పింగళి అని అంజలిఘటించారు.

అంతకుముందు భారతీయ విజ్ఞాన సమితి కార్యదర్శి శ్రీ జి. ఎస్. రావుశాస్త్రి సమితి ఆశయాదర్శాలను వివరించి, శ్రీ పింగళివారికి జోహారులర్పించారు.

శ్రీ అంద్యాలమహాతిశంకర్ కాలవారి, పింగళి కవుల సౌందరనరంలోని కొన్ని పద్యాలను చదివారు.

అనంతరం శ్రీ పింగళి ఆత్మశాంతికి సభికులు కొందరు నివాళులు సమర్పించి వారు.

బంగ్లాదేశ్‌కు తాత్కాలిక రాజ్యాంగం: ముజిబ్ ఉత్తర్వు

ఢాకా, జనవరి 12: బంగ్లాదేశ్ తాత్కాలిక రాజ్యాంగం ఉత్తర్వు (1972) ను బంగ్లాదేశ్ అధ్యక్షుడు నిన్న రాత్రి ఇక్కడ జారీచేశారు.

ఈఉత్తర్వు వెంటనేఅమలులోనికివస్తుంది. ఇది బంగ్లాదేశ్ అంతటికీ వర్తిస్తుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పాలని ఈ ఉత్తర్వు ఉద్దేశించబడింది.

1970 డిశంబరోలోను, 1971 మార్చిలోను జరిగిన ఎన్నికలలోనుండి వచ్చిన జాతీయసభ సభ్యులు, రాష్ట్రశాసనసభ సభ్యులు అందరిలోనూ మొదటి రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయబడుతుంది. అయితే అసెంబ్లీలుగా ప్రకటింపబడిన వారు యీ పరిషత్తులో ఉంటారు.

ప్రధానమంత్రి తన మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసికొంటారు.

లాల్‌బహదూర్ 6వ వర్ధంతి

విజయఘాట్ వద్ద ప్రార్థనలు

న్యూఢిల్లీ, జనవరి 12: లాల్‌బహదూర్ శాస్త్రి ఆరవ వర్ధంతి సందర్భంగా నిన్న ఇక్కడి విజయఘాట్‌లో ప్రార్థనలు, భజనలు జరిగాయి. ఆర్థికమంత్రి శ్రీ చవాన్, శ్రీమతి లలితాశాస్త్రి, పలువురు యితరులు యీ ప్రార్థనలకు హాజరయ్యారు.

సంస్కృత విద్యాపీఠంలో లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ స్మారక నిధి ఆధ్వర్యాన బహిరంగ సభకూడా జరిగింది.

శ్రీమతి శాస్త్రివారి భవనంలో సాయంకాలం రామాయణ పఠనం జరిగింది.

రేపే విడుదల!
గోల్డెన్ జుబిలీ వారి
అక్షయ దివ్య కావ్యాలు
ఈ దివ్య కేంద్రములలో
ఉదయం 9.54 గం. ఆటతో ప్రారంభం

విజయవాడ	....	నోవా పిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం	....	రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్
గుంటూరు	....	జ్యోతి మూవీ
విజయనగరం	....	ఎస్. పి. ఎస్. థియేటర్
ఏలూరు	....	విశ్వశాంతి థియేటర్
శ్రీకాకుళం	....	శ్రీనివాస మూవీ
మచిలీపట్నం	....	వెంకటేశ్వర టాకీస్
నె

గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ సం. పుష్యమాస బ. ద్వాదశి

1972వ సం. జనవరి 13 గురువారం రుతు బ. ద్వాదశి: సా. 4.08, జ్యేష్ఠ: జ 5 40, వర్జ్యం: ఉ. 10.09 మొదలు 11.51 వరకు.

1972వ సం. జనవరి 14 శుక్రవారం శిశిర బ. త్రయోదశి: సా.4.48, మూల: తె.6 33, వర్జ్యం: ప. 1.57 మొదలు 3 37 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకులేయని యెఱవరించిన
పరమార యజ్ఞియము తన పరంబుమునకు దా
పొరులకు పని సేయకునికి
పరాయణము పరమ ధర్మవధులు కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. పుష్యమాస బ. ద్వాదశి గురు వారం

వాస్తవాల గుర్తింపు

—:o:—

భారత్ ఉపఖండంలోని వాస్తవ పరిస్థితులు ప్రపంచ రాజ్యాలపైత క్రమక్రమంగా గుర్తింపబడుతున్నాయి. బల్గేరియా, తూర్పు జర్మనీ, మంగోలియా, పోలెండులు బంగ్లాదేశ్‌ను గుర్తించాయి. విషయంలో గూడా ప్రపంచ ప్రజాస్వామ్య రాజ్యాలు "శ్రీ" స్థానాన్ని కమ్యూనిస్టు రాజ్యాలకు వదిలిపెట్టడం చూస్తే విజంగా విచారం కలుగుతుంది. ఇవాళ కాకపోతే రేపైనా బంగ్లాదేశ్ యదార్థాన్ని గుర్తించవలసిన అవసరం ఉన్నప్పుడు, ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తూ ప్రజాస్వామ్య రాజ్యాలు ముందుకు రాకపోవడం కొంచెం విచిత్రంగానే కన్పిస్తున్నది. ఏ పద్ధతిలో ఆలోచించినా బంగ్లాదేశ్ అచ్చమైన ప్రజాస్వామ్య రాజ్యమని స్పష్టంగా కన్పిస్తూనే ఉంది. అందుకు తగినట్లుగా అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ తమ దేశంలో పార్లమెంటరీ పద్ధతి ప్రజాస్వామ్యాన్ని అవలంబిస్తూ, తాత్కాలిక రాజ్యాంగాన్ని ప్రవ్యాపించి ఉన్నారు. ఒక ఉద్యమము, దాని లక్షణము ఆది నుంచి కూడా స్పష్టంగా కన్పిస్తున్నప్పుడు ప్రజాస్వామ్య రాజ్యాలు, ఏ కారణం చేత వైతేనేమి, లేక ఏ స్వప్రయోజనాన్ని ఆశించి అయితేనేమి, ఆ ఉద్యమ సమర్థనకు ఎంతగా ముందుకు రావాలో అంతగా ముందుకు రాలేకపోయినాయి.

అయితే ప్రజాస్వామ్య రాజ్యాలలో బ్రిటన్, ఫ్రాన్సు మాత్రం ఆది నుంచి ఈ ఉద్యమ లక్షణాన్ని పసిగట్టి వ్యవహరించాయి. బంగ్లాదేశ్ అవతరణ చరిత్రలో ఆ రెండు దేశాల పాత్ర ప్రశంసనీయంగా ఉంది. ఇప్పుడు తక్కిన ప్రజాస్వామ్యాలు, తదితర సమాజ పద్ధతులుగల రాజ్యాలు గూడా ఉపఖండంలో వాస్తవికతలను గుర్తిస్తున్న ధోరణులు కన్పిస్తున్నాయి. పాకిస్తాన్ గూడా క్రమక్రమంగా ఆ వాస్తవ పరిస్థితులకు తన్ను తాను సర్దుకుంటున్న పద్ధతి గోచరంకావుతున్నది షేక్ ముజీబ్‌ను షరతులు లేకుండా పాకిస్తాన్ కొత్త అధ్యక్షుడు పదిలి పెట్టడము, క్రమక్రమంగా ఉపఖండంలోని యదార్థ పరిస్థితులను తమ ప్రజలకు తెలియజెప్పే ధైర్యాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం అవలంబించడము ఈ సందర్భంలో మెచ్చుకొనదగిన విషయం కావడం ఒక్కటేగాక, పాకిస్తాన్ నూతన నాయకత్వం యొక్క వాస్తవిక దృక్పథ ధోరణులను కూడా ప్రదర్శిస్తున్నది.

ఈ పరిస్థితిలో పాకిస్తాన్ కొత్త నాయకులు మరి కొంత ఆత్మావలోకనం చేసుకొని, ఉపఖండం యొక్క సుస్థితికి ఏ మి పద్ధతులను అవలంబించడం బాగుంటుందో గూడా తెల్సుకోవలసి ఉంటుంది. ఇంతవరకు, పాకిస్తాన్ జన్మించింది మొదలు ఆ దేశం ప్రభుత్వాల అనుసరిస్తూ వచ్చిన విధానాలు, పద్ధతులు విఫలం అయినాయి. అది ఉపఖండంలో ఉద్రేకాలను పెంచి, అభివృద్ధిని నిరోధించడానికి తప్ప మరి ఇంకో అందుకు పనికి రాలేదు. పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టోకు తరచు వెయ్యి సంవత్సరాల చరిత్ర, వెయ్యి సంవత్సరాల యుద్ధము అంటూ మాట్లాడటం ఒక అలవాటైపోయింది. అయితే ఆయన ఒక సారి ఆ వెయ్యి సంవత్సరాల చరిత్రను గట్టిగా సింహావలోకనం చేసుకొని చూచుకో గలిగినప్పుడు, ఆయనకు ఉపఖండంలో ఉద్రేకాలకన్నా సయోధ్య, యుద్ధపు బెదిరింపులకన్నా శాంతి, పనికిమాలిన పట్టుదలకన్నా విడుపు యోగ్యమైన పద్ధతులని అందువల్ల భారత ఉపఖండానికి మేలు చేకూర్చడమేగాక ఉపఖండం ఆసియా రాజకీయాలలో, తద్వారా ప్రపంచ రాజకీయాలలో శాంతికి, అభ్యున్నతికి, న్యాయ సాధనకు గంభీరమైన పాత్రను నిర్వహించగల స్థితిలోనికి రాగలదని విధిగా కళ్లకు కట్టినట్లు కన్పిస్తుంది. భారత ప్రధాని శ్రీమతి గాంధి అన్నట్లు ఇంతవరకు పాకిస్తాన్ ఇతర దేశాలపైన పొందుతూ వచ్చిన సహాయపు పద్ధతి దేశాన్ని బలహీనపరచిందే గాని, స్వస్థతను చేకూర్చలేదు. పాకిస్తాన్ నూతన నాయకత్వం భారత ఉపఖండంలోని వాస్తవ పరిస్థితులను గుర్తించి ఆ స్వస్థతా సాధనకు కృషి చేయగలిగితే, అప్పుడు వారికి, ఉపఖండానికి కూడా ఎనలేని మేలు జరుగుతుంది.

ఇటువంటి స్వస్థతా సాధనకు పాకిస్తాన్ ముందు బంగ్లాదేశ్ యదార్థతను గుర్తించి, ఉపఖండంలో తన విధానాలను ఆపద్ధతిలో సాధి చేసుకోవలసి ఉంటుంది.

తెలంగాణాలో కాంగ్రెస్ పోటీ

(1 వ పేజీ తరువాయి)

సులో వుండబోమనీ, లేకపోతే విడిపోతామనీ, వ్రాత పూర్వకంగా ఎవరూ చెప్పలేదని, అలా పోతామని ఎవరైనా అంటే, వెంటనే వారి రాజీనామాను ఆమోదించటానికి తాము సిద్ధంగా వున్నామని, శ్రీ ఇస్మాయిల్ ఉద్ఘాటించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు కొన్ని ప్రశ్నలకు సమాధానంగా ఇలా చెప్పారు: "ప్రధాన మంత్రిని, కాంగ్రెసు అధ్యక్షులను కూడా మేము కలుసుకొన్నాము. వచ్చే ఎన్నికలలో, కాంగ్రెసు అభ్యర్థులను పోటీ పెట్టటానికి అవసరమైన సూచనలు వివరంగా వారికుంది తెలుసుకున్నాం. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యదర్శి ముప్పుగం అధికార పదవులలో వున్నవారు సర్వసాధారణంగా ఎన్నికలలో పోటీ చేయటం మంచిదికాదు. అలాంటి నిర్ణయమే ఇతర రాష్ట్రాలు కొన్ని చేశాయి, ఎన్నికల హంగుకు పర్యదేశ్ జనసంఘాన్ను, పూర్తి కాలాన్ని అంత వినియోగించటానికి వీలుగా నేను ఈ ఎన్నికలలో పోటీ చేయనని ప్రధాన మంత్రికి తెలియచేశాను.

అందుకు ఆమె హర్షాన్ని తెలిపుచ్చింది. అయితే ఇక్కడ మన ఉపాధ్యక్షులు శ్రీ టి. అంజయ్య, కార్యదర్శి శ్రీ కె. వి. కేశవులు, వంటివారు కొందరు పోటీ చేస్తామంటున్నారు. ఎన్నికలసంఘం వారికి అభ్యర్థిత్వాలు ఇచ్చినప్పుడు వారు పోటీ చేస్తారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య తమ ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకొని పోటీకి విరమించుకోవటం మంచిదని వారికి సలహా చెప్పారు. మీడియా సమావేశంలో వారు మళ్లీ ఇంటికి వస్తారు. ఈ ఎన్నికలలో మొదటి 16 స్థానాలు స్త్రీలకు రిజర్వు చేయాలంటూ పత్రికలలో వ్యాసాలు జరుగుతాయి. మేధావులు, సమాజశ్రేయోభిలాషులు అయినటువంటి మహిళలు అసెంబ్లీలోనికి ప్రవేశించే అవకాశం ఇవ్వాలంటే. అభ్యర్థుల అభ్యర్థులు కొనుగోలు జాతులు కూడా ఇది వరకు కన్నా పెద్దవి స్థానాలు పొందుతారు. ఇప్పుడున్న, శాసనసభ్యులలో, మీలో ఎంత పోటీకో స్థానాలు పొందుతారు. అంటే కొత్త తరుగులలో 130 నుంచి 130 దాకా కొత్త ముఖాలు వస్తాయి.

ఇదివరకు ఉన్న వారిని తగ్గించటంలోనూ, కొత్తవారిని పెట్టుకోవటంలోనూ ప్రధానంగా మేము చూసేది, కాంగ్రెసు యొక్క లక్ష్యాలకు వారు ఎంతవరకు అంకితమై ఉన్నారని శాసనసభలో వారి కార్యకలాపాలు ఏ రీతిలో ఉన్నాయో చూస్తాము.

వారి వారి నియోజకవర్గాలకు వారు ఎంత వరకు ప్రయోజకులుగా ఉన్నారో కూడా చూడగలము. ఆరోపణలు బుజాన్నవని ఉన్నప్పుడు, వారిని పరిహరిస్తాము. కేవలం కర్యాపు జరుగుతున్నంత మాత్రాన, నిరజు బుజువు అయినట్లు కాకపోతే వారిని తగ్గించము. మరి వార్డక్యం చేత బాధపడేవారిని తగ్గిస్తాము. పెద్దలు శ్రీ కాంగ్రెసు వీరన్న, ఈ ఎన్నికలలో పోటీ చేయమని మాకు తెలియజేశారు.

అలాగే స్వచ్ఛందంగా తప్పుకొనేవారు మరి కొందరు తప్పుకోవచ్చు. చిత్తూరు సంఘం విషయంలో కూడా పెద్ద చిక్కు ఏమీ లేదు. వచ్చిన ప్రశ్న కొందరిని చేర్చుకోవాలా లేదా అని అఖిలభారత కాంగ్రెసు సంఘం వారిని మేము వివరణ అడిగాము.

ఎవరు చేరినా ప్రదేశ్ కాంగ్రెసు ద్వారానే చేరవలసి ఉంటుందని వారు చెప్పారు. మేము జాబితా ప్రకటించే ముందు ఆయా విషయాలన్నీ ప్రకటించి ఈ సాయంత్రం లోపలే ఆ జిల్లాల సంఘం సభ్యుల పేర్లు ప్రకటించగలము.

వెనుకబడిన జాతుల విషయంలో కూడా మేము నిర్ణయించే అభ్యర్థులు ఎంతవరకు ఉపయోగంగా ఉంటారో పరిశీలించే నిర్ణయిస్తాము.

మా జాబితా ఆమోదిస్తేనేగాని రాజీనామా యిచ్చి పోతామని ఎవరైనా అంటే మాటకు నేను వారి రాజీనామాను వెంటనే ఆమోదించటానికి సిద్ధంగావున్నాను. అందులో ఎవరినీ నేను సంప్రదించవలసిన అవసరం లేదు. నాకు సర్వాధికారాలు వున్నాయి. ఇక తెలంగాణలో జిల్లా కాంగ్రెసు సంఘాలలో కొంత మెజుకబడిన వర్గాలకు తగు ప్రాతినిధ్యం లభించనే కింద కొందరకున్నది. ఆ లోపాన్ని సర్దుబాటు చేయగలము. మేము నిర్ణయించే అభ్యర్థి ఆయా నియోజకవర్గాల ప్రజల అభిమానాన్ని ఎంతవరకు చూరగొన్నాడో కూడా పరిశీలిస్తాము"

కాంగ్రెసు అభ్యర్థిత్వం రాక కాంగ్రెసుకు ఎదురు తిరిగి ఎవరైనా పోటీచేస్తే వారిని కాంగ్రెసునుండి బహిష్కరిస్తాము. అలాంటి వారిని ఎప్పుడూ మళ్లీ కాంగ్రెసులో చేర్చుకొనేదిలేదు. ఇందులో అంతరాత్మ వ్యవహారం అంటూ ఏమీలేదు. చిరునామాలు తెలియని వారిని కూడా, కొందరిని కొత్త సంఘాలలో చేశారని కొందరు చేశామని చెప్తున్నారని మీరు అంటున్నారు. ఆడంబరంగా అట్ట హాసంలో మేము సేవచేస్తున్నామని చెప్పుకొనే వారే సేవ చేస్తున్నట్టా? నిరాడంబరంగా యదార్థచితంగా చేశ సేవచేస్తూ ఇంట్లో వున్న బట్టు రమ్మని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడికి చెప్పలేక పట్టుకట్టలేదా? అలాగే జనంతో, ఉదాత్త భక్తితో దేశసేవచేసే వారిని కొందరిని ఈ సంఘంలో చేస్తే, ఎవరూ బాధపడవలసిరాదు. సేవ చేస్తున్నామని కబుర్లు చెప్పుకొని నిష్క్రియాపరులుగా వుండే వారికన్నా, కొత్తవారికి సేవకు అవకాశం యివ్వటం వివేకం. కొన్ని చిట్టాలలో మొదట అనిన వర్గాలకు కొత్త సంఘాలలో మాకిటి 70 స్థానాలు కూడా వచ్చాయి. కొన్ని చిట్టాలలో తక్కువ నన్ని వుండవచ్చు. మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల గురించి కొందరు తగు ప్రాతినిధ్యం లేదంటున్నారు. ఎక్కడయితే వెనుకబడిన వారికి తగు ప్రాతినిధ్యం లేదో, అక్కడ తగు సర్దుబాటుచేసి, తగు ప్రాతినిధ్యం లభించేట్లు వ్యవహరించగలము."

కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం ప్రతిభను అనుసరించి జరుగుతుందని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం బస్కాయిల్ ఇవేళ పత్రికావిలేఖరులకు చెప్పారు.

ప్రతిభకు నిర్వచనం గూర్చి అడుగగా, ప్రతిభ అంటే ఏమిటో, అప్రతిభ అంటే ఏమిటో నిర్వచనం విధితమే గదా అని శ్రీ ఇస్మాయిల్ అన్నారు.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి తిరుగులేదు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. దృఢ విశ్వాసం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 12: రాష్ట్ర శాసనసభకు రానున్న ఎన్నికలలో కాంగ్రెసు పక్ష అభ్యర్థులు గెలవడానికి అన్నివిధాలా మంచి వాతావరణం ఏర్పడింది. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పేరు ఎనేపరికి ప్రజలు టప, టప చప్పట్లు కొడుతున్నారు. కాంగ్రెసు విజయాన్ని గురించి ఎవరైనా సందేహపడితే అట్టివారిని గురించి నేను, ఎవరూ చెయ్యగలిగింది లేదు" అని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు విజయాన్ని గురించి తమ దృఢ విశ్వాసాన్ని ఇవాళ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

ఎవరికి ఇష్టం లేకపోయినా జరుగుతున్న సంగతి మటుకు అది అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. ఎడమొగం, పెడమొగంగా ఉన్న కాంగ్రెసు నాయకులు ఒకచోట కూర్చుని సమరస వైఖరితో స్నేహభావముతో జిల్లా కాంగ్రెస్ సంఘాల సభ్యుల పేర్లు ఏకగ్రీవంగా ఇస్తూ ముందు కూడా కలసి పనిచేయడానికి ప్రతిజ్ఞ చేయడం రాష్ట్ర రాజకీయాలలో చారిత్రాత్మక ఘట్టం కాదా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ జిల్లా కాంగ్రెసు సంఘాల జాబితాలు ఏకగ్రీవంగా రావడం రానున్న ఎన్నికల ప్రచార అధ్యయంలో శుభ పరిణామమని ఇది అందరూ సంతోషించదగినదని ముఖ్యమంత్రి తమ వార్తాన్ని తెలియజేశారు.

అల్పసంఖ్యాకవర్గాలకు పీడిత ప్రజానీకానికి తమ వాణిని వినిపించడానికి ఒక అవకాశం రావడం భిన్న అభిప్రాయాలు కలవారికి కాంగ్రెసు కార్యక్రమాన్ని ఆమోదించినవారికి కొత్త సంఘాలలో ప్రాతినిధ్యం రావడం, జిల్లా కాంగ్రెసు సంఘాలు చైతన్యవంతం కావడము, జడత్వం పోవడము సర్వజనామోదము కాదా అని అని అడిగారు. ఈ సంఘాల నిర్మాణం సరిగ్గా లేదని ఎవరయినా అంటే అది అవకృతియే కాగలదని ముఖ్యమంత్రి వక్కాణించారు.

వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రతిపక్షాలను ఎదుర్కొనడానికి జిల్లా కాంగ్రెసు సంఘాలు సర్వసంసిద్ధముగా తయారవుతున్నాయి అని ఇప్పుడు కాంగ్రెసు వాదులలో ప్రదర్శింపబడుతున్నటువంటి ఐకమత్యము అపూర్వమైనదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు:— ప్రజాసమితి కాంగ్రెసులో విలీనం అయిపోయింది. తెలంగాణాలో ఇప్పుడు అంతా కాంగ్రెసువారే. వారంతా ఒకచోట మాట్లాడుతున్నారు. ఒక త్రాటిమీదకు వచ్చారు.

ప్రత్యేక భావాలు లేవు. ఏకోన్ముఖమైన కృషి జరుగుతున్నది. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వం బంగ్లాదేశ్ వ్యవహారం, ఆమె చూపిన దక్షత, దేశ ప్రజలే గాక ప్రపంచం అంతా ప్రశంసిస్తున్నది. అట్టి ప్రధానమంత్రి నాయకత్వాన గల కాంగ్రెసు పక్షం ఎన్నికలలో పోటీకి దిగబడితే గెలుపుగాక మరేమి జరుగుతుంది. ఇప్పుడు పూర్తు అలా ఉన్నది. ఇక కాంగ్రెసుకు తిరుగులేదు. తెలంగాణాలో ఎక్కడయినా నర్దుబాట్లు అవసరమైతే చేసుకో వచ్చునన్న భావము లేకపోలేదు. కాంగ్రెసు వాదులంతా కలసి పనిచేసి గతాన్ని త్రవ్వక కాంగ్రెసు పక్షం విజయానికి కృషి చేయగలరనడానికి జిల్లా కాంగ్రెసు సంఘాలనిర్మాణంలో ప్రధానమైన బక్షతయే నిదర్శనం".

కరీంనగర్ జిల్లా సంఘాలు పేర్లు తమకు తగిన తీరిక లేక ఇప్పటివరకూ రాలేదని ఇవాళ రేపట్లో ప్రకటించగలమని ముఖ్యమంత్రి అన్నారు. చిత్తూరుజిల్లా విషయంలో కూడా కొందరు ప్రవేశాన్ని గురించి ఆలోచన వచ్చిందనీ ఆ జాబితా పేర్లు కూడా సిద్ధంగానే ఉన్నాయనీ అది కూడా సౌకర్యంగా పరిశీలించే వ్యవధి లేక ఆగిపోయిందనీ, ఆ జాబితా కూడా ఇవాళ రేపట్లో బహిరంగం కాగలదని అన్నారు. విజయవాడ, కర్నూలు సంఘాల విషయం కూడా అంతేనన్నారు.

తూ. గోదావరి జిల్లా కాంగ్రెస్ అత్యవసర సమావేశం

కాకినాడ, జనవరి 12: తూర్పు గోదావరి జిల్లాకాంగ్రెసు తాత్కాలిక సంఘ అత్యవసర సమావేశం జనవరి 16, 17 తేదీలలో ఉదయం 10 గంటలమొదలు కళా వెంకటరావు భవనములో జరుగుతుందని, జిల్లాలోని 21 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల విషయం చర్చించబడుతుందని జిల్లాకాంగ్రెసు తాత్కాలిక సంఘ సభ్యులుగా నియమింపబడిన— పత్రికలలో వెలువడిన ప్రకారం— సభ్యులు యావన్మందీ హాజరు కావాలని అధ్యక్షులు శ్రీ రేమల్ల తిరుపతిరావు ప్రకటించారు.

—:o:—

న్యూఢిల్లీ, జనవరి 12: భారత—పశ్చిమజర్మనీల మధ్య వార్తికంగా జరిగే సమాలోచనలు ఈ ఏడాది ఈ నెల 20, 21 తేదీలలో యిక్కడ జరుగుతాయి. కిందటి ఏడాది ఇవి 1970జూన్‌లో బాన్‌లో జరిగాయి.

పాలం విమానాశ్రయంలో బాంగ్లాదేశ్ అధ్యక్షుడు షేక్ ముజిబ్‌కు రాష్ట్రపతి శ్రీ గిరి ప్రధాని శ్రీమతి గాంధి స్వాగతం ఇచ్చారు. చిత్రంలో బాంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుస్సమ్మద్ కూడా వున్నారు.

బంగ్లాదేశ్‌ను అమెరికా గుర్తింపు లభించేలా

నిక్సన్‌కు ఆంఫీ, ఎడ్వర్డ్ కెనెడీ విజ్ఞప్తి

వాషింగ్టన్, జనవరి 12: బంగ్లాదేశ్‌ను గుర్తించవలసిందని జడ్కుడు శ్రీ నిక్సన్‌కు, అధ్యక్ష పదవికి డిమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయదలచిన శ్రీ హ్యూబర్ట్ హెచ్ హంఫ్రీ విజ్ఞప్తి చేశారు.

ఒక దేశాన్ని గుర్తించడానికి ఏ ప్రమాణాన్ని వర్తింపజేసినా, బంగ్లాదేశ్ విషయంలో సంతృప్తి కలుగుతుంది. అని శ్రీ హంఫ్రీ నిన్న అన్నారు.

బంగ్లాదేశ్‌కు విస్పష్టమైన సరిహద్దులు ఉన్నవనీ, జనభాను దృష్టిలో ఉంచుకుని చూస్తే అది ప్రపంచంలో ఎనిమిదవస్థానం ఆక్రమిస్తుందనీ అంటూ బంగ్లాదేశ్‌కు దవుత్య రీత్యా గుర్తింపు లభింప జేయవలసిందని అధ్యక్షుడు శ్రీ నిక్సన్‌కు నేను విజ్ఞప్తి చేస్తున్నాను అని ఆయన తెల్పారు.

దవుత్య రీత్యా గుర్తింపు లభింప జేయడంతో పాటు బంగ్లాదేశ్‌కు సమితి తలపెట్టిన సహాయ కార్యక్రమానికి కూడా అమెరికా మద్దతు ఇవ్వాలని కూడా ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌కు సమితిలో సభ్యత్వం లభింపజేసేందుకు కృషి చేయవలసిందని కూడా నేను అధ్యక్షుణ్ణి కోరుతున్నాను. సమితి ప్రాముఖ్యాన్ని తగ్గించరాదని నిక్సన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పటికీ, ఇతర దేశాలు అదేపని చేయడంలేదు అని శ్రీ హంఫ్రీ అన్నారు.

సెనెటర్ కెనెడీ విజ్ఞప్తి

బంగ్లాదేశ్‌ను శీఘ్రంగా గుర్తించవలసిందని అధ్యక్షుడు శ్రీ నిక్సన్‌కు సెనెటర్ కాంతి శికుల విషయాల ఉపసంఘం అధ్యక్షుడు సెనెటర్ ఎడ్వర్డ్ కెన్నెడీ నిన్న విజ్ఞప్తి చేశారు.

భారత, పాకిస్తాన్ దేశాలకు వెంటనే ఆర్థిక సహాయాన్ని పునరుద్ధరించాలని కూడా ఆయన కోరారు.

ఇండోనేసియా విదేశాంగ మంత్రి ప్రకటన

జకర్తా, జనవరి 12: ఇండోనేసియా బంగ్లాదేశ్‌ను కొద్దికాలంలో గుర్తించగలదని విదేశాంగమంత్రి ఆదం మాలిక్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఇక్కడ భారత రాయబారి శ్రీ ఎన్. బి. మేనన్‌తోను, తర్వాత భారతలో ఇండోనేసియా రాయబారితోనూ బంగ్లాదేశ్ సమస్యపై చర్చలు జరిపిన తర్వాత శ్రీ మాలిక్ పై ప్రకటన చేశారు.

ఈ ఏడాది జనవరి 1 నుండి ఢాకాలోని ఇండోనేసియా దవుత్య కార్యాలయం ఇస్లామాబాద్‌లోని ఇండోనేసియా రాయబారి కార్యాలయం ఆదీనంకింద ఉండబోదని శ్రీ మాలిక్ అన్నారు.

ఇండోనేసియా బంగ్లాదేశ్ పాకిస్తానులో భాగమని భావిస్తున్న కారణంగా, దానిని తమ దేశం గుర్తించే ఉద్దేశం లేదని గత వారంలో శ్రీ మాలిక్ చెప్పారు. అయితే నిన్న ఆయన చేసిన ప్రకటన బంగ్లాదేశ్‌ను గుర్తించే సమస్యపైన ఇండోనేసియా కొత్త ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తున్నదని ఇక్కడ పరిశీలకులు అన్నారు.

జపాన్ వైఖరి

టోక్యో, జనవరి 12: బంగ్లాదేశ్‌ను గుర్తించే సమస్యపై పశ్చిమ రాజ్యాలు ఉమ్మడి వైఖరిని అవలంబించాలని జపాన్ భావిస్తున్నదని ఇక్కడ అధికార వర్గాలవారు చెప్పారు. కొత్త దేశాన్ని గుర్తించే ముందు పశ్చిమ రాజ్యాలు, జపాను ఉమ్మడిగా కొన్ని షరతులు నెరవేర్చుకొనడం తేలిక అని ఈ వర్గాలవారు భావిస్తున్నారు.

బంగ్లాదేశ్‌నుంచి భారత సైన్యం ఉపసంహరణ, కొత్తదేశం భారత ప్రభావానికి లొంగి ఉండడన్న హామీ ఇందుకు ప్రధానమైన షరతులని వారు అన్నారు. జపాన్ ఏకాకిగా వ్యవహరించక, ప్రపంచ ధోరణిని గమనించి వ్యవహరించగలదని వారు అన్నారు.

అదనపు సభలో బంగ్లాదేశ్‌కు బ్రిటన్ గుర్తింపు

లండన్, జనవరి 12: బంగ్లాదేశ్‌ను ఐరోపా దేశాలు, కామన్వెల్త్ దేశాలు గుర్తించేతరుణంలోను అధ్యక్షత భావిలో బ్రిటన్ కూడా ఆ దేశాన్ని గుర్తించగలదని అభిజ్ఞ వర్గాలవారు నిన్న రాత్రి చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం తమ దేశంలో ప్రధానమైన పట్టణ కేంద్రాలను తన ఆదీనంలో ఉంచుకున్నదని బ్రిటన్ ప్రభుత్వానికి వార్తలు వచ్చినవని, అయితే మొత్తం భూభాగం అంతా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆదీనంలో వున్నదీ, లేనిదీ బ్రిటన్ ప్రతినిధులు ఇంకా అంచనా వేయలేని స్థితిలో వున్నారని వారన్నారు.

పాకిస్తాన్ నైఖరిని కూడా పరిగణనలోకి తీసుకొనవలసి ఉంటుందని వైట్‌హాల్ వర్గాల వారన్నారు. ఇక్కడ పాకిస్తాన్ హైకమిషనర్ జనరల్ మహమ్మద్ యూసఫ్ నిన్న బ్రిటిష్ విదేశాంగ సహాయ మంత్రి సర్ ఆలెక్ డగ్లస్ హోమ్‌ను కలుసుకున్నారు.

ఒరిస్సా శాసనసభ 13 వరకు వాయిదా

భువనేశ్వర్, జనవరి 12: ఒరిస్సా శాసనసభ నిన్న ఏ కార్యక్రమమూ చేపట్టకుండానే 13 వరకూ వాయిదాపడింది. ప్రభుత్వ ప్రతినిధులలో, ప్రతిపక్షాన యుకులలోనూ శాసనసభలో మామూలు పరిస్థితి నెలకొనేటట్లు చేయవలసిన అవశ్యకత గురించి తన గదిలో 70 నిముషాల సేపు చర్చించిన అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు సభాపతి నంద కిశోర్‌మిశ్రా ప్రకటించారు.

సభ ప్రారంభమవగానే మామూలు పరిస్థితి ఏర్పడేదాకా సభను వాయిదా వేయాలని ప్రతిపక్షంవారు కోరారు. నిన్న ఒరిస్సా బంద్ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు యావన్మంది మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఇద్దరు నిముషాలు శాసనసభా సమావేశాన్ని బాయికాట్ చేశారు.

బంగ్లాదేశ్‌పై కెనడా ప్రభుత్వ వైఖరి

ఒట్టావా, జనవరి 12: తూర్పు పాకిస్తాన్‌గా లోగడవున్న ప్రాంతంపై బంగ్లాదేశ్ అనే కొత్త దేశం ఏర్పాటవుతున్నది అన్న మాట కనుపడుతూనే వున్నది అని కెనడా విదేశాంగమంత్రి శ్రీ మిచ్చెల్‌షార్ప్ అంగీకరించారు గాని కొత్త ప్రభుత్వాన్ని గుర్తించటానికి తమ ప్రభుత్వం యింకా సిద్ధంగా లేదు అని కూడా ఆయన స్పష్టం చేశారు.

పాకిస్తానీ ప్రభుత్వం షేక్ ముజీబ్‌ను విడిచి పెట్టడం ఆయన సురక్షితంగా ఢాకా నగరానికి తిరిగి రావటం యివన్నీ పరిస్థితులు మెరుగవుతున్నాయి అనటానికి నిదర్శనాలు అని శ్రీ షార్ప్ అన్నారు.

బల్గేరియా, తూర్పు జర్మనీలు బంగ్లాదేశ్‌ను గుర్తించిన విషయం చెప్పి విలేఖరులు ప్రశ్నించినప్పుడు శ్రీ షార్ప్ బంగ్లాదేశ్ అనే రాజ్యం తన ఉనికిని స్పష్టం చేసుకుంటుందని వ్యాఖ్యానించారు కాని దాన్ని గుర్తించాలనే విషయం వేరే అంశాలపై ఆధారపడి వుంటుంది. అక్కడ స్వతంత్రమైన ప్రభుత్వం వున్నదా? లేదా? అన్నది చూడాలి. బంగ్లాదేశ్‌లో భారత సైన్యాలు శాంతి భద్రతలు కాపాడుతూ వున్నంతకాలం అక్కడ అజ్మాయిషీ బంగ్లా ప్రభుత్వానిదేనా? అన్న అంశం నిర్ణయించటం కష్టం అని శ్రీ మిచ్చెల్‌షార్ప్ అన్నారు.

విదేశీ దళాలు ఒక దేశ భూభాగం పైనుండటం ఆ దేశ స్వతంత్ర ప్రతిపత్తికి కొంత లోపం కాగలదు అన్నది ఆలోచించాలి అని ఆయన అన్నారు.

ఇక బంగ్లాదేశ్ కామన్వెల్త్‌లో ప్రవేశం పొందగలదా? అన్న ప్రశ్నకి కూడా సమాధానం చెప్పటం కష్టం. ముందుగా పాకిస్తాన్ ప్రభుత్వాన్ని సంప్రదించవలసివుంది అని ఆయన మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు. శరణార్థులకు సహాయం కొనసాగిస్తున్నాము కాని అదివరకు అమలులో వున్న సహాయసహకారాల విషయం యింకా సంకోచిస్తున్నామని శ్రీ షార్ప్ చెప్పారు.

—:o:—

చిత్తూరు జిల్లా రాజకీయాలు

శ్రీ నరసింహారెడ్డి వ్రాసిన లేఖ వివరం

హైదరాబాద్, జనవరి 12: శ్రీ ఎన్. పి. చెంగల్వరాయ నాయుడు, అతని బృందం కనుక ప్రధానమంత్రి— ఏ. ఐ. సి. సి. యి రెండు లుచ్చిన ఆదేశాలను పాటించకుండా కాంగ్రెస్‌లోకి చేర్చుకొనబడినట్లయితే తాము ఎం. పి. పదవికి రాజీనామా యిచ్చేందుకు ప్రధాని అనుమతిని కోరుతూ ఒక లేఖ వ్రాశామని, అందులో పార్టీకి రాజీనామా యిస్తామని పేర్కొనలేదు అని ఎం. పి. శ్రీ పి. నరసింహారెడ్డి ప్రకటించారు.

అయితే ఎన్. పి. సి. నాయుడు అతని బృందం కూడా కాంగ్రెస్‌లో తాము ప్రవేశాన్ని పొందామని అన్నారు కాని ఆ సంగతి పి. సి. సి. కి కాని, ఏ. సి. సి. కి కాని తెలియదు అనగా ఏ. ఐ. సి. సి. వారికి సభ్యత్వాన్ని యివ్వలేదన్న మాట. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ యిట్టి వారిని పార్టీలోకి చేరనివ్వరాదు అంటూ ఒక తీర్మానంకూడా చేసింది. శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన గల కాంగ్రెసులో యిట్టి వర్గాలకు తావు లేదు అన్నది కాంగ్రెస్ అధిష్టానవర్గం రాష్ట్రానికి శ్రీ ఎస్. పి. సి. నాయుడుకు సభ్యత్వం యివ్వనందున ఆదేశాల సంబంధంలో స్పష్టమైన అందరికీ అంచికి యీ నిదర్శనం సమస్యలుంది అని శ్రీ నరసింహారెడ్డి పేర్కొనారు.

—:o:—

భారత యుద్ధాన్ని మించిన

అడ్డొచ్చిల్లకోసం
పెళ్లి అయినట్లు అబద్ధమాడిన
జితేంద్రుని ముంతాజ్
ఏంచేశారంటి? చూడండి!
తప్పక చూడండి!
కట్టుపుత్తిలి కలర్
విజయవాడ: మేనకా, కళ్ళ
పైజాగ్: చిత్రాలయ
గుంటూరు: రంగమహల్
వెంకటరాజ్ ఎరిక్స్

చీరలు

తేలికగాంచిన కాంజీవరం, బనారసీ అసలు పట్టు, ఫ్యాన్సీ, ఎంబాయిడరీ చిత్రంసుంది యెన్నుకోండి

అందులో ప్రింటుచేయబడిన పాప్లినులు, మెత్తటి నమ్మరీ లాన్సు మరియు [illegible], ఎప్పుడు నిగనిగలాడే వుల్‌వాయిల్స్, నాణ్యతగల క్రేప్పు మరియు జార్జెట్టు. డేరింగ్ జెల్—బాటమ్ వస్త్రాలు, పెరీస్ సూటింగులు శోభర్డింగులు.

మొత్తంగా కొనవారికి ప్రత్యేక ధరలు

టి. మంఘారామ్

(ఏర్ కండిషన్డ్)

45, రటన్ బజారు, మద్రాసు—3.



న్యూఢిల్లీలో బాంగ్లాదేశ్ అధ్యక్షుడు షేక్ ముజిబ్ సైనిక వందనం స్వీకరించారు.

కాశ్మీర్‌లో 200 మంది రాజకీయ ఖైదీల విడుదల

న్యూఢిల్లీ, జనవరి 12 : చట్టవిరుద్ధ కార్యకలాపాల చట్టం క్రింద రాష్ట్రంలో నిర్బంధించబడిన సుమారు 200 మంది వ్యక్తులను విడుదల చేసేందుకు తాము ఉత్తర్వు చేశామని జమ్ము, కాశ్మీర్ ముఖ్య మంత్రి సయ్యద్ మీర్ ఖాసిం నిన్న తెలియజేశారు.

ఇప్పుడు ఇక ముగ్గురు లేక నలుగురు రాజకీయ ఖైదీలు మాత్రమే ఉన్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశంతో వారిని ఇంకా నిర్బంధంలో ఉంచుతున్నామనీ ఆయన పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలిపారు.

ఏ వ్యక్తి స్వేచ్ఛపైన ఆంక్షలు విధించడం వ్యక్తిగతంగా తమకు ఇష్టం లేకపోయిన, షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్జల్ బేగ్‌ల విషయంలో తమకు పూర్వపు ముఖ్యమంత్రి విధించిన నిషేధాన్ని రద్దు చేయడానికి వీలైనంతగా పరిస్థితి మారలేదని భావిస్తున్నామని మీర్ ఖాసిం చెప్పారు.

బంగ్లాదేశ్‌లో కలిగిన పరిణామాలు, ఇటీవల సంభవించిన యుద్ధం భౌగోళ్యా, స్థైలిస్థైట్ ప్రభుత్వంకు చెందిన పలువురు సభ్యుల భావాలలో మార్పు వచ్చిందనీ, యుద్ధకాలంలో వీరిలో చాలామంది ప్రభుత్వంలో బాగా సహకరించారనీ, అధికారపక్షంలో కూడా చేరాలనుకున్నారనీ, కొందరు అప్పుడే చేరడం కూడా జరిగిందనీ ముఖ్యమంత్రి వివరించారు.

అయినప్పటికీ రాష్ట్రంలో ఈమారు జరుగనున్న ఎన్నికలలో తమ పార్టీ పరిస్థితి అంత సునాయాసంగా ఉండదనీ, ఏది ఏమైనప్పటికీ తమ పార్టీ సమైక్యంగా పని చేసి విజయం సంతం కాగలదని విశ్వసిస్తున్నామనీ కూడా ఆయన అన్నారు.

ఇటీవల యుద్ధం సమయంలో జమ్ము, కాశ్మీర్ ప్రజలు బాగా పని చేశారనీ, శత్రువుకు చెందిన పలువురు ఏజెంట్లను వారు పట్టి ఇచ్చారనీ శ్రీ ఖాసిం వివరించారు.

కృష్ణాజిల్లా వెట్టి ప్రాంతాల ప్రథమ పాలశీతల కేంద్రం

చిల్లకల్లులో మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నంచే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

చిల్లకల్లు, జనవరి 12 : ఖమ్మం, నల్గొండ జిల్లాలోని కొన్ని ప్రాంతాలనుండి కూడా పాలు సేకరించే కృష్ణాజిల్లా వెనుకబడ్డ వెట్టి ప్రాంతాలలోని మొట్టమొదటి పాలశీతల కేంద్రానికి నిన్న సాయంత్రం ఇక్కడ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు.

భవనం, యంత్ర పరికరాలు మొత్తం 4 లక్షల రూపాయలు పెట్టుబడి అయిన ఈ కేంద్ర భవన నిర్మాణానికి 1,46,000 రూపాయలు ఖర్చు అయింది. అందులో కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ చావలి శ్రీనివాస శాస్త్రి సంక్షేమనిధి నుండి 1 లక్ష రూపాయలు మంజూరు చేశారు.

1970 మార్చిలో ఈ భవన నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం శంకుస్థాపన చేశారు. ఆ మహోత్సవ సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ సి.ఎస్. శాస్త్రిగారే ఈ ప్రారంభోత్సవ సభకు కూడా అధ్యక్షత వహించారు.

ప్రథమంలో 4 వేల లీటర్ల పాలు చల్లపరిచే కూలింగ్ సెంటర్‌గా సంకల్పింపబడిన ఈ కేంద్రం ఇపుడు పది పన్నెండువేల లీటర్ల పాలశీతల కేంద్రంగా నిర్మింపబడింది. పాతిక వేల లీటర్లవరకు కూడా ఈ కేంద్రం వినియోగపడగలదని ఈ ప్రాంతానికి 30 మైళ్ల దూరం ప్రాంతాలవరకు పోయి పాలు సేకరించవచ్చునని ఆ విధంగా ఇరుగు పొరుగు జిల్లాలైన ఖమ్మం, నల్గొండ జిల్లాలలోని కొన్ని ప్రాంతాలనుండి పాలు సేకరించటానికి వీలౌతుందని ఈ సందర్భంలో స్పష్టం చేయబడింది.

మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం తమ ప్రసంగంలో వెనుకబడ్డ ప్రాంతాలలోని బీద ప్రజానీకానికి ఆర్థిక అభివృద్ధి సాధించకోటానికే కాక ఇటువంటి కేంద్రాలు విద్యావంతులైన నిరుద్యోగులకు గేదెల పెంపకం ద్వారా పాలు అమ్ముకొని గౌరవంగా జీవించగల వృత్తి అవకాశాలు కలుగజేస్తాయని అందువల్ల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ వెనుకబడ్డ ప్రాంతపు ఆర్థికాభివృద్ధి కోసమే జిల్లా కలెక్టరు ఎంతో ఉదారంతో ఈ కేంద్రానికి 1 లక్ష రూపాయలు మంజూరు చేశారని, ఈ చర్య ఇతర ప్రాంతాలకు ఆదర్శవంతంగా ప్రాకిపోయిందని ప్రశంసించారు. త్వరలో ప్రారంభం కానున్న తిరువూరు పాలశీతల కేంద్రానికి కూడా జిల్లా కలెక్టరు మరో లక్ష రూపాయలు మంజూరు చేశారని, పామర్రులో పాల నిల్వ కేంద్రానికి మరో 80 వేల రూపాయలు మంజూరు చేశారని శ్రీ వెంకటరత్నం వివరించారు.

డబ్బున్న రైతులు పెట్టుబడిపెట్టి గేదెలు కొనుక్కొని పాలు అమ్ముకోవచ్చునని, మధ్య తరగతి ప్రజలు బ్యాంకులనుండి డబ్బు అప్పు తెచ్చుకొని గేదెలు కొనుక్కోవచ్చునని, ఏమీ ఆధారంలేని పేద ప్రజలకు ప్రభుత్వం సహకార సంఘాలు ఏర్పాటుచేసి డబ్బు సమకూర్చగలదని శ్రీ వెంకటరత్నం వివరించారు.

జిల్లా కలెక్టరు శ్రీ సి.ఎస్. శాస్త్రి ఈ కేంద్రం ప్రారంభించటం ద్వారా ప్రజలలో పాల సేకరణ పట్ల ఆసక్తి కలుగగలదని పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు. ఏమీ ఆధారంలేని హరిజనులకు ఒక్కొక్కరికి పడ్డి లేకుండా వెయ్యి రూపాయలు అప్పుఇస్తున్నామని జిల్లా కలెక్టరు ప్రకటించారు. స్థానిక శాసన సభ్యులు శ్రీ ఆర్. బి. ఆర్. శ్రీనివాస్ జగ్గయ్యపేట డివిజన్ భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ మంజుశ్రీ ప్రసంగిస్తూ వెనుకబడ్డ ప్రాంతాల, వెనుకబడ్డ ప్రజల అభివృద్ధి కృషిలో భాగంగానే ఈనాడు ఈ కేంద్రం ప్రారంభమయిందన్నారు.

సహకార పాల కమిషనర్ శ్రీ వి. నారాయణ స్వాగతం పలుకుతూ కేవలం గేదెలు కొనుక్కొన్నంత మాత్రాన చాలదని వాటికి మేతకు గడ్డికోసం రైతులు సహకార సంఘాలుగా ఏర్పడి కొంత భూమి తీసుకుని నిడ్డి పెంచాలని సూచించారు. ఈ కేంద్రానికి ప్రస్తుతం 3 యకరాల స్థలంమాత్రమే వుందని అది చాలదని ఈ కేంద్ర నిర్వహణకు అవసరమైన ఉద్యోగులు ఇక్కడే నివసించటం అవసరమని అందువల్ల వారి నివాస గృహ నిర్మాణానికి మరో రెండు యకరాల స్థలం సేకరించుకోవలసిందిగా పంచాయతి సమితి వారికి విజ్ఞప్తి చేశారు. ఈ శీతల కేంద్ర సాంకేతిక వివరాలను శ్రీ రామప్పారావు ప్రసంగించారు.

రేపే విడుదల!

ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

అలంకార్ / నవరంగ్	....	విజయవాడ
శ్రీ పద్మావతి పిక్చర్ ప్యాలెస్ / వాణి అప్సర	....	గుంటూరు
అలంకార్ / లీలామహల్	...	విశాఖపట్టణం
మినర్వా టాకీస్ / లక్ష్మీసరస్వతి టాకీస్	....	విజయనగరం
కుమారి పిక్చర్ ప్యాలెస్ / అప్సర	....	రాజమండ్రి
మినర్వా టాకీస్ / లక్ష్మీటాకీస్	...	కాకినాడ
శ్రీ గోపాలకృష్ణ టాకీస్ / రమామహల్	...	ఏలూరు
కృష్ణకిశోర్ టాకీస్ / దుర్గామహల్	....	పశ్చిలీపట్టణం
రత్నా టాకీస్ / విజయ్ టాకీస్	....	తెనాలి
శ్రీనివాస మహల్ / లీలామహల్	...	నెల్లూరు
శ్రీవెంకటరామా టాకీస్	....	భీమవరం
వెంకటేశ్వర థియేటర్	....	గుడివాడ
శ్రీరామా టాకీస్	....	బొబ్బిలి
మురళీ టాకీస్	....	శ్రీకాకుళం
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	...	తణుకు
శ్రీవెంకటరామ థియేటర్	..	తాడేపల్లిగూడెం
వెంకటేశ్వర టాకీస్	....	అమలాపురం
వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్	...	ఒంగోలు
మోహన్ థియేటర్	....	చీరాల
శ్రీ విజయలక్ష్మి మహల్	....	అనకాపల్లి
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	...	పార్వతీపురం
విక్టరీ టాకీస్	...	కర్నూలు
రమేష్ థియేటర్	....	కడప
శ్రీ రఘువీర్ టాకీస్	....	అనంతపూర్
ప్రతాప్ టాకీస్	....	తిరుపతి
రాయల్ పిక్చర్ ప్యాలెస్	...	బళ్ళారి
విజయకుమార్ పిక్చర్ ప్యాలెస్	..	పొద్దుటూరు
అనంత్ టాకీస్	...	హైదరాబాద్
శామ్ టాకీస్	....	హైదరాబాద్
అంజలి సినిమా	....	నిజామాబాద్
శ్రీ దుర్గాకళామందిర్ / అలంకార్	....	వరంగల్
శ్రీ సుపర్ టాకీస్	...	ఖమ్మం మెట్టు
రమేష్ థియేటర్	...	నిజామాబాద్
వటనాథ్	....	సుభాష్ నగర్

లక్ష్మి టాకీస్ ... వర్గాకిమిడి

ఎస్ ఎస్ ఎల్. టాకీస్ .... బర్హంపూర్

బరిస్సా, నార్త్ – శ్రీ సుబాల్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, బర్హంపూర్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada 3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 75660 & 75220

నేడే విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

మంచివాళ్ళకు శుభవార్త!
మోసగాళ్ళకు హెచ్చరిక!